



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 12 జూలై 2025 పేజీలు 15


# డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు అంటేనే భయం..!

- ఇల్లు వచ్చాక ఉపాధి పోయిందంటూ లబ్ధిదారుల ఆవేదన
- సదుపాయాల కొరతపై ప్రభుత్వం స్పందించాలంటూ : ఎంపీ ఈటల డిమాండ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/షామిర్ పేట, మేజర్ న్యూస్ (జూలై 11):** డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇచ్చినంత మాత్రాన జీవితం మెరుగవుతుందనే భావనతో లబ్ధిదారులు ముందుకెళ్లారు. కానీ ఇళ్లు వచ్చాక జీవనాధారాలే కోల్పోయినట్టు వాపోతున్నారు. మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ శుక్రవారం జిల్లాలోని షామిర్ పేట మండలంలోని మురారిపల్లెలో డబుల్ బెడ్‌రూమ్ కాలనీలను సందర్శించి, ప్రజల బాధలు నేరుగా తెలుసుకున్నారు.

**"ఇల్లు వచ్చాక పని పోయింది..!"**

ఈటలతో మాట్లాడిన స్థానికులు, "ఇల్లు ఇవ్వడం మంచిదే కానీ, పని లేకపోతే ఎలా బ్రతకాలి? ఇక్కడికి వచ్చాక ఉపాధి కోల్పోయాం. పాతపట్టణంలో పని చేసుకునేవాళ్లం. ఇప్పుడు రవాణా ఖర్చు కూడా మింగేస్తోంది" అంటూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

**"పాత చోటే ఇళ్లు కట్టాలని అప్పుడే చెప్పా"** ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ, "నేను మంత్రిగా ఉన్నప్పుడు లబ్ధిదారులకు ఉపాధి నష్టంకాకుండా పాత ప్రాంతాల్లోనే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టాలని సూచించాను. మిగతా 3లో

# టెండర్‌లో ఎత్తుగడలు..?

- ప్లే కిట్‌ల ధరలు మార్కెట్ కన్నా రెట్టింపు - ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి..!
- విచారణ జరిపించాలని కలెక్టర్‌కు సరఫరాదారుల వినతి



జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జూలై 11):** మహిళా శిశు అభివృద్ధి మరియు సీనియర్ సిటిజన్ శాఖ (డిడబ్ల్యూఓ) అధికారులు కొంతమంది సరఫరాదారులతో కుమ్మక్కై ప్లే కిట్ల,వంట సామగ్రి సరఫరా టెండర్‌ను ప్రాథమికంగా ఎంచుకున్నారని ఆరోపణల నేపథ్యంలో, పలువురు సరఫరాదారులు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వద్ద మీడియాకు వివరాలు వెల్లడిస్తూ,జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మిగతా 3లో

# ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కాంగ్రెస్ ధ్యేయం

- మాడ్గులలో రూ. 82.70 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం
- ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ్మా, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావులు
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్, అధికారులు, కాంగ్రెస్ నేతలతో కలిసి సిహెచ్‌సి భవన నిర్మాణానికి, బిటిరోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన
- వాసవీ ఫంక్షన్‌హాల్లో వివిధ గ్రామాల 220మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్న మంత్రులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 11): తెలంగాణ సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం, సామాజిక న్యాయం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులుఅన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ప్రజాసంక్షేమాన్ని విస్మరించిన పాలనకు చరమగీతం పాడి ప్రజల మద్ధతుతో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలుచేస్తూ సామాజిక న్యాయ సాధనే లక్ష్యంగా రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టినట్లు తెలిపారు. మిగతా 2లో

# దేశ భవిష్యత్తు దశ దిశను మార్చేది విద్యనే

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 11): దేశ భవిష్యత్తు దశ దిశను మార్చేది విద్యనే అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ మునిసిపల్ పరిధి శివరెడ్డి పేటలోని మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన, కళాశాలలో వివిధ విభాగాలకు ఎన్నికల్లో నాయకులుగా ఎంపికైన విద్యార్థినులకు సన్మాన కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.... విద్య పట్ల సానుకూల శక్తితో ముందుకు వెళ్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయిలో ఎదగడానికి అదేవిధంగా ఐఏఎస్, ఐపీఎస్ కావా లన్నా మంచి కలలను కనాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. మిగతా 3లో

# మాది ఫామ్‌హౌజ్ కేబినెట్ కాదు

- కామారెడ్డి డిక్లరేషన్‌లో ఆనాడే చెప్పాం
- బీసీ రిజర్వేషన్‌లో దేశానికే మనం రోల్‌మోడల్
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



పరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 11): కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మడమ తిప్పని చరిత్ర కలిగిన పార్టీ అని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏ విదంగా అయితే ఇచ్చిందో అదే విదంగా బీసిలకు 42 శాతం రిజర్వేషన్‌లను కేటాయిస్తూ సాహసోపేత నిర్ణయం తీసుకుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బీసిలకు 42 శాతం రిజర్వషన్‌ను అమలు చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ నేతలు, బీసి సేన, బీసి నాయకులు కలసి పెద్ద ఎత్తున సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాపూలె విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసి సేన నేతలతో కలసి ఎమ్మెల్యే మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిగతా 2లో

# ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కాంగ్రెస్ ధ్యేయం







**మొదటిపేజీ తరువాయి...** మాడ్గుల మండల కేంద్రంలో 12కోట్ల70లక్షల రూపాయలతో నిర్మించబోయే 30 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్ భవనానికి, ఆమనగల్లు మండలం కోనాపూర్‌గేట్ నుండి మాడ్గుల వరకు అదేవిధంగా మాడ్గుల నుండి దేవరకొండ రోడ్ వరకు 70 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే బిటి డబుల్‌రోడ్డు నిర్మాణ పనులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శంఖుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ్మా, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్ల కృష్ణారావులకు పిహెచ్‌సి వద్ద వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. శంఖుస్థానకు ముందు మండల పరిషత్ సమీపంలోని దివంగత సూధిని జైపాల్‌రెడ్డి విగ్రహానికి, ఇందిరాగాంధీ చౌరాస్తాలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహత్మా జ్యోతిరావు పూలే, వీరనారీ చాకలి ఐలమ్మ విగ్రహలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, నాయకులతో కలిసి మంత్రులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక వాసవీ ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఆర్డీఓ అనంతరెడ్డి, తహసీల్దార్ వినయ్‌సాగర్, కాంగ్రెస్ నేతలతో కలిసి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 220 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం చెక్కులు పంపిణీని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో భాగంగా మాడ్గుల వద్ద కోనాపూర్ నుండి మాడ్గుల వరకు – మాడ్గుల నుండి దేవరకొండ రోడ్డు వరకు డబుల్ రోడ్ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని, ఉచిత కరెంటు, రైతులకు 2 లక్షల రూపాయల లోపు రుణమాఫీ చేశామని, రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నట్లు వివరించారు. అదేవిధంగా మంత్రి దామోదర రాజనర్సింహ్మా మాట్లాడుతూ మాడ్గుల కేంద్రంలో ప్రజలందరికి మెరుగైన వైద్యం అందించేందుకు 12కోట్ల 70లక్షల రూపాయలతో 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలను అమలు చేసుకుంటూ ముందుకు వెళ్ళుతున్నామని, త్వరలోనే మహిళా సాధికారత సంపూర్ణంగా తీసుకురావడం జరుగుతుందని, పేదవారికి బాసటగా నిలుస్తూ సంక్షేమానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని పని చేస్తున్నామని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ ముందు తీసుకెళుతున్నామని, సన్న బియ్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని, 200 యూనిట్ల వరకు జీరో బిల్లు కరెంటు ఇస్తున్నామన్నారు. బీసీ కులగణన చేపట్టి 42 శాతం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కొత్త పాండుగౌడ్, మాజీ సర్పంచ్‌లు ఏర్పుల జంగయ్య, గొర్రె రవీందర్‌రెడ్డి, అందుగుల జయలక్ష్మిరాజు, బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె ) రాములు, విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, అదే విధంగా టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, టిపిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శరత్‌రెడ్డి, వడ్డేపల్లి నవీన్‌గౌడ్, నేనావత్ బాలునాయక్, జఠావత్ లాలునాయక్, కూకుట్ల జంగయ్య, హరిలాల్‌నాయక్, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లి అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పుల శేఖర్‌గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వేంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి అధికారులు, వివిధశాఖల అధికారులు, నాలుగు మండలాలకు చెందిన ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాది ఫామ్‌హౌజ్ కేబినెట్ కాదు



**మొదటిపేజీ తరువాయి...** భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్‌గాంధీ దేశమంతా పర్యటించిన నేపద్యంలో బీసిలు రాజ్యాదికారానికి దూరంగా ఉన్నారనే విషయాన్ని గ్రహించారని అన్నారు. తెలంగాణలో 0.5 శాతం ఉన్న వారు పాలకులుగా ఉన్నారని, ఆంధ్రప్రదేశలో 7 శాతం మంది జనాబా ఉన్నవారు, దేశంలో 2 శాతం జనాభా ఉన్న వారి చేతుల్లో రాజ్యాదికారం ఉందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ సందర్భంగా రాహుల్‌గాంధీ అధికారంలోనికి వచ్చిన వెంటనే కులగ ణన నిర్వహించి, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి అగ్రవర్గ సామాజిక వర్గానికి చెందిన వారయినప్పటికి ఏమాత్రం ఆలోచించకుండా కులగణన చేపట్టి, బీసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. తమది ఫామ్‌హౌజ్ కేబినెట్ కాదని సెక్రటరేట్ కేబినెట్ అని మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ఉద్దేశించి వాఖ్యలు చేశారు. ప్రజల దనాన్ని జీతంగా తీసుకుంటూ అసెంబ్లీకి రాకుండా ఫామ్‌హౌజ్‌లో తిష్టవేసిన వారికి సమాజంలో ఏం జరుగుతుందో ఎలా అర్ధమవుతుందన్నారు. బీసీల రాజ్యాదికారం కోసం ఆర్ కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ వంటి వారు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. వారంతా నేడు కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయంతో ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. బీసి రిజర్వేషన్ పెంపు కారణంగా బీసిలు కేవ లం రాజకీయంగానే కాకుండా ఆర్దికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ముందుకు సాగుతారని ఆశాబావం వ్యక్తం చేశారు. బీసి రిజర్వేషన్ అంశం అనేది దేశానికే తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు. ఇంతటి సాహసోపేత నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఉప ముక్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ బీసి సెల్ నాయకులు చంద్రశేఖర్, బీసి సేన నాయకులు కత్తి చంద్రశేఖరప్ప, పట్టణ అద్యక్షురాలు భాగ్యలక్ష్మి, అసెంబ్లీ ఇంచార్జి వరలక్ష్మి, మండల అధ్యక్షురాలు జలజ, ఉపాద్యక్షురాలు స్రవంతి, నాయకులు రమేశ్, సరస్వతి, అనురాధ, అరుణ, శంకర్, సింధూర, వెంకటేశ్, నర్సింలు, సౌజన్య, మమత, వసంత తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవలకు 'పవర్' బ్రేక్...!

▶▶ తహశీల్దార్ కార్యాలయంలో విద్యుత్ హెచ్చుతగ్గులు

▶▶ పాడయిన కంప్యూటర్‌లు – నిలిచిన రిజిస్ట్రేషన్‌లు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 11): విద్యుత్ సర ఫరాలో హెచ్చుతగ్గుల కారణంగా ప్రభుత్వ కార్యాలయంలోని సాంకేతిక పరికరాలు పాడవడంతో కార్యాలయం ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో ప్రణాళికా బద్దంగా పనులు పూర్తి చేసుకోవాలని సదరు కార్యాలయానికి వచ్చిన ప్రజలు చేసేదేమి లేక వెనుతిరిగి పోయారు. ఫ్లక్షేషన్ కారణంగా ఆ కార్యాలయం సేవలకు 'పవర్' బ్రేక్ వేసినట్లయింది. ఇందుకు సంబందించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఫరూఖ్‌నగర్ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. సాంకేతిక పరికరాల ద్వారా నిత్యం రెవెన్యూ కార్యకలాపాలు కొనసాగుతుండగా శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో విద్యుత్ సరఫరాలో ఒక్కసారిగా ఫ్లక్షేషన్‌లు (హెచ్చుతగ్గులు) వచ్చాయి. ఆ సమయంలో కార్యాలయంలోని కంపూటర్లు పనిచేస్తుండటంతో అవన్నీ ఒక్కసారిగా పాడయ్యాయి. దీంతో తమశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సేవలు నిలిచిపోయాయి. అధికారులు కంప్యూటర్లను రిపేర్ చేయడం కోసం ప్రయత్నించినా సాయంత్రం వరకు పూర్తి స్థాయిలో అవి సరికాకపోవడంతో రిజిస్టేషన్‌ల కోసం వచ్చిన ప్రజలు చేసేదేమి లేక వెనుదిరిగిపోయారు. అనుకోని ఈ సంఘటన కారణంగా రిజిస్టేషన్‌లు వాయిదా పడ్డ వారు శని, ఆదివారాలు సెలవుదినాలు కావడంతో సోమవారం వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫరూఖ్‌నగర్ తహశీల్దార్ కార్యాలయంలో విద్యుత్ సర ఫరాలకు సంబందించి ఉపయోగించిన వైర్లు పాతబడటం, అక్కడక్కడా విద్యుత్ వైర్‌లు ధ్వంసం కావడంతో విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు వచ్చి ఉండవ చ్చని భావిస్తున్నారు. పూర్తి స్థాయిలో తహశీల్దార్ కార్యాలయంలో విద్యుత్ వైర్లను మారిస్తే గాని మళ్లీ ఇలాంటి సమస్యలు తలెత్తవని కార్యాలయానికి వచ్చిన ప్రజలు చర్చించుకున్నారు.

## బిసి సేన మండల అధ్యక్ష, కన్వీనర్లుగా తోట మహేందర్, మహేష్‌గౌడ్‌లు

★ నియామకపత్రం అందజేసి అభినందించిన బిసిసేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, నాయకులు



నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 11):బిసి సేన నందిగామ మండల అధ్యక్షులుగా తోట మహేందర్ , కన్వినర్‌గా మహేష్‌గౌడ్‌లు నియమితులయ్యారు. ఈమేరకు మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి బిసి సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిసిసేన మండల అధ్యక్ష, కన్వీనర్‌లుగా మహేందర్, మహేష్‌గౌడ్‌లకు నియామకపత్రాలు అందజేసి అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో సంఘటిత ఉధ్యమాలు సాగించి బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజికరంగాల్లో సముచిత స్థానం దక్కేందుకు పాలక ప్రభుత్వాలపై బిసి సేన ఒత్తిడి తెస్తుందని తెలిపారు.స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ బీసీలకు చట్టసభల్లో తగిన రిజర్వేషన్ అమలు చేయకపోవడం దురదృష్టమన్నారు. దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించకపోవడం కారణమెవరన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తోట మహేందర్, కన్వీనర్ మహేష్‌గౌడ్‌లను వారు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి సేన నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి , ప్రధాన కార్యదర్శి సౌజన్య, కార్యదర్శి మమత, యువజన అధ్యక్షులు శ్రీనివాస్ నియోజకవర్గ కార్యదర్శి చంద్రశేఖర్, షాద్‌నగర్ పట్టణ అధ్యక్షులు తంగేడిపల్లి శంకర్, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజ, జిల్లెడ్ చౌదర్‌గూడ మండల అధ్యక్షురాలు జయ, శ్రీకాంత్ షాద్‌నగర్‌పట్టణ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, నందిగామ మండల అధ్యక్షురాలు జ్యోతి, ఫరూక్‌నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్, షాబాద్ మండల ఉపాధ్యక్షులు బాల్‌రాజ్, నందిగామ మండల ఉపాధ్యక్షులు నర్సింహులు, బిసి నాయకులు నవాబ్‌పేట్ శ్రీను, నాయకులు ఆవుల ఆంజనేయులు, నవాబ్‌పేట రవీందర్, ఆకుల జ్ఞానేశ్వర్,అల్వాల రమేష్, తోట అవినాష్ , పాల్కొండ రంజిత్, కుర్వ రాజు, దీము రమేష్, తోట మహిపాల్, గంగిశెట్టి శ్రీశైలం, మేకగూడ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో తప్పులు లేకుండా చూడాలి

ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి




కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 11): బీఎల్‌వోలు ఓటర్ జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలని కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి సూచించారు.శుక్రవారం కందుకూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో బిఎల్‌వోలకు జాతీయ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... పోలింగ్‌స్టేషన్ సంబంధించిన ఓటర్లంత్తొ ఒకే దగ్గర ఉండేలా మ్యాపింగ్ చేయాలని, ఇంటి నంబర్లు తప్పుగా నమోదు అయితే వాటిని సరిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎలక్షన్ అధికారి, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు దశ, దిశను మార్చేది విద్యనే...



మొదటిపేజీ తరువాయి... విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందని ప్రతి విద్యార్థి శ్రద్ధ, నిబద్ధత, క్రమశిక్షణతో ఎన్ని సమస్యలు వచ్చిన వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలని ఆయన తెలిపారు. దేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కూడా మీపై ఉందని విద్యార్థుల ఉద్దేశించి కలెక్టర్ తెలిపారు. న్యాయ, వైద్య, ఐఐటి తరగతులు నిర్వహించేందుకు పరిపాలనపరంగా ఖచ్చితమైన చేయూతనందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. కళాశాలలో విద్యార్థులు చేపట్టిన మాక్ ఎన్నికల నిర్వహణ విధానంపై చేపట్టిన వీడియో ఎంతగానో ఆకట్టుకున్నది.రాష్ట్రస్థాయి ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినిలకు ఘనంగా సన్మానంతో పాటు 10 వేల రూపాయల నగదు పారితోషికాన్ని కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా కళాశాలలో ఎన్నికైన లీడర్లను కలెక్టర్ సన్మానించారు. అనంతరం వసతి గృహంలోని భోజన శాలలో విద్యార్థినిలతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ముందుగా స్టోర్ రూమ్ లో ఉన్న బియ్యం, కందిపప్పు, రవ్వ నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినిలకు అందజేస్తున్న మెను వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, కళాశాల ప్రిన్సిపల్ మహమూదా ఫాతిమా, రిటైర్డ్ డిఎండబ్ల్యూఓ హనుమంతరావు, స్థానిక నాయకులు హఫీజ్, అబ్దుల్ బషీర్, వెంకట్ రెడ్డి, ఫక్రుద్దీన్, విద్యార్థినిల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన విజేత హాస్పిటల్ వెంటనే సీజ్ చేయాలి.




విజేత ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న రాఘవేందర్ గౌడ్.

- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న విజేత హాస్పిటల్‌పై విచారణ జరపాలి.....
- విజేత హాస్పిటల్‌ల జరుగుతున్న అబార్షన్ల కేసులపై డీఎంహెచ్వో వివరణ ఇవ్వాలి....
- పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఘనాపూర్ రాఘవేందర్ గౌడ్ డిమాండ్.....

**పరిగి.మేజర్ న్యూస్ (జులై 11)** వివాదాలకు దోపిడీకి కేరాఫ్ అడ్రస్‌గా మారిన విజేత హాస్పిటల్ ను రాష్ట్ర మరియు జిల్లా వైద్య ఉన్నదా అధికారులు విచారణ జరిపి వెంటనే విజేత హాస్పిటల్ ను సీజ్ చేయాలి అంటూ పరిగి పరిరక్షణ సమితి అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ శుక్రవారం డిమాండ్ చేశారు. మూడు రోజుల క్రితం పరిగి పట్టణంలోని విజేత ప్రైవేట్ ఆస్పత్రిలో ఓ మహిళకు తరపున బంధువులకు తెలియకుండా అబార్షన్ చేశారంటూ మహిళ తరపు బంధువులు ఆందోళనకు దిగారు. మహిళా బంధువులతో పాటు ప్రజాసంఘ నాయకులు వారికి మద్దతుగా నిలిచారు. తమకు తెలియకుండా అబార్షన్ ఎలా చేస్తారంటూ నిలదీశారు. ఘటనపై మహిళా తరపు బంధువులకు సమాధానం ఇవ్వకుండా పోలీస్ స్టేషన్‌కు వెళ్ళారని ఆరోపించారు. గతంలో కూడా పరిగిలో విజేత హాస్పిటల్‌లో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని వైద్యం సక్రమంగా లేదని గొడవలు జరిగాయన్నారు. అయినప్పటికీ తమను ఎవరు ఏం చేయలేరని మేమింతే అన్నట్లు విజేత హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్లు ప్రవర్తించడం విడ్డూరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నార్మల్ డెలివరీ.. మరియు సెక్షన్ సి ఆపరేషన్కు.. సివేరియన్ ఆపరేషన్కు మహిళలను మరియు మహిళా తరపు బంధువులను భయపెట్టి ప్రాణాలకే ప్రమాదం అని వారి భయంతో వ్యాపారం చేస్తున్నారని అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు స్పందించకపోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి హాస్పిటల్ ను చీజ్ చేయాలని కోరారు లేనిపక్షంలో ప్రజాసంఘ నాయకులతో కలిసి డీఎంహెచ్ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# పోచారం మున్సిపాలిటీలో ఘనంగా ఎమ్మెల్యే పల్లా జన్మదిన వేడుకలు



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కొండల్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జులై 11) :**

జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే, నీలిమ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం పోచారం మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో రాజేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా వెంకటాపూర్ నీలిమ హాస్పిటల్ లో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆస్పత్రి సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు నీలిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో యాభై శాతం తగ్గింపుతోనే నాణ్యమైన వైద్య సేవలు, అంతే కాకుండా విరివిగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న గొప్ప వ్యక్తి పల్లా రాజేశ్వర్ రెడ్డి అని కొనియాడారు. ప్రజల కోసం పనిచేసే నాయకులు నేటి సమాజానికి ఎంతో అవసరమని, నీలిమ ఆస్పత్రి వలన నిరుపేద ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని.

ఇప్పటి వరకు 105 ఉచిత వైద్య శిభిరాలు ఏర్పాటు చేశారని, 50 శాతం డిస్కౌంట్‌లో పేదలకు కార్డులు అందజేశారని తెలిపారు. ఆయురారోగ్యాలతో మరింత ప్రజా సేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, ప్రణత్ రెడ్డి, వార్షిత్ హాస్పిటల్ సిబ్బంది భరత్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




ఆస్పత్రి సిబ్బందితో కలిసి కేక్ కట్ చేస్తున్న కొండల్ రెడ్డి.

# టెండర్‌లో ఎత్తుగడలు..?

**మొదటి పేజి తరువాయి :** తెలంగాణలోని పలు ప్రభుత్వ సంస్థలకు ప్లాస్టిక్ ప్లే కిట్లు,వంట సామగ్రి సరఫరా చేస్తున్న చంద్రు అసోసియేట్స్,బ్రైట్ ఎంటర్ ప్రైజెస్, మల్లికార్జున్ ఎంటర్‌ప్రైజెస్, వంశీకృష్ణ ట్రేడర్స్ సంస్థల ప్రతినిధులు కలెక్టర్‌కి లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు.

సరఫరా సంస్థల ప్రతినిధులు వివరించిన ప్రకారం, ఇటీవల ఓ దినపత్రికలో విడుదల చేసిన టెండర్‌లో పాల్గొన్న కొంతమంది సరఫరాదారులు మార్కెట్ ధరకంటే దాదాపు రెట్టింపు ధరలు కోట్ చేసినప్పటికీ, వారినే ఎంపిక చేయడం అనుమానాస్పదమని వారు పేర్కొన్నారు.

"ప్రజాధనం వృథా కాకూడదు. అధికారుల సహకారంతోనే ఈ అన్యాయం జరిగిందని అనిపిస్తోంది. తగిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఇలా కొనసాగే ప్రమాదం ఉంది," అని వారు తెలిపారు.ఈ టెండర్ ప్రక్రియపై నిష్పక్షపాత విచారణ జరిపి, మార్కెట్ ధరల ఆధారంగా సరఫరా విధానాన్ని పునఃసమీక్షించాలని వారు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు అంటేనే భయం

మొదటిపేజీ తరువాయి...

కానీ అధికారులు పట్టించుకోలేదు. ఇప్పుడు చూస్తే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఆచరణ లోపం." అని పేర్కొన్నారు.

**నీటి సమస్యపై అధికారులతో చర్చ**

"తాగునీరు సమస్య తీర్చేందుకు నేను స్వయంగా కృషి చేస్తున్నాను. ఫారెస్ట్, రెవెన్యూ అనుమతుల జాప్యం వల్ల కొంత ఆలస్యం అవుతోంది. శుక్రవారం రెవెన్యూ అధికారులను కలిసి మాట్లాడా. త్వరలోనే పరిష్కారానికి ముందడుగు పడుతుంది," అని ఈటల తెలిపారు.

**ప్రజల వెంటే ఉన్నా – ఈటల హామీ**

లబ్ధిదారుల ఆవేదనను తీర్చేందుకు తాను పూర్తి స్థాయిలో కట్టుబడి ఉన్నానని, ప్రజల శ్రేయస్సే తన ధ్యేయమని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఈ సందర్శనలో..మేడ్చల్ కాంటెస్టడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,జిల్లా రూరల్ బీజేపీ అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్,మాజీ అధ్యక్షుడు పట్లోళ్ళ విక్రం రెడ్డి,మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్ కుమార్, షామిర్ పేట మండల అధ్యక్షుడు కొరివి కృష్ణ,మాజీ అధ్యక్షుడు కైర రాములు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల జాతరకు ముందస్తు ఏర్పాట్లు చేయాలి...

### బిఆర్ ఎస్ పార్టీ నేతలు కమిషనర్‌కు వినతిపత్రం అందజేత



**మేడిపల్లి ,మేజర్ న్యూస్( జూలై 11):**

బోనాల పండుగను పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న దేవాలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున మున్సిపల్ కమిషనర్‌కి విజ్ఞప్తి చేశారు.ఈ నెల 20వ తేదీన బోనాల పండుగ జరగనున్న నేపథ్యంలో, ప్రజల ఆత్మీయతకు అద్దంపట్టే విధంగా ఆలయాల వద్ద పూల అలంకరణ, రంగుల వెలిగింపులు, విద్యుత్ దీపాలు ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులు కోరారు. ముఖ్యంగా మహిళలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగలో పాల్గొనే విధంగా ఆలయాల వద్ద పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, తాత్కాలిక శౌచాలయాలు ఏర్పాటు చేయాలని, దేవాలయాలకు వెళ్లే రహదారులపై గుంతలు పూడ్చి, స్ట్రీట్ లైట్లను పునరుద్ధరించాలంటూ నగర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరిమహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, లేతకుల మాధవి రఘుపతి రెడ్డితో కలిసి మున్సిపల్ కమీషనర్ త్రిళేశ్వర్ రావుకు వినతిపత్రం అందచేశారు.గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన తీరును గుర్తుచేసిన బీఆర్ఎస్ నాయకులు, ఈ ఏడాది కూడా అదే ఉత్సాహంతో, ప్రజల మనోభావాలకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, జావీద్ ఖాన్, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, బాలరాజు,యాసారం శ్రీనివాస్, పింగలి జోగిరెడ్డి, గడీల జగన్ రెడ్డి, శ్యామల నరసింహ, అశోక్, సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్, ఉపేందర్, కిరణ్ నాయక్, శంకర్ రావు, పాశం నరేందర్, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

- కడ్తాల్‌లో ఘనంగా జర్పుల రాధాకృష్ణ ఐదవ వర్ధంతి కార్యక్రమం
- వర్ధంతి సందర్భంగా 137 మంది మృతుల కుటుంబాలకు రూ.5వేల చొప్పున 6లక్షల85 వేల ఆర్థిక సహాయం
- మైనార్టీ విద్యార్థి చదువు కొరకు రూ.2లక్షల,75వేల ఆర్థిక సాయం, ఆలయ నిర్మాణాలకు రూ. 76వేల విరాళాలు
- వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి, మాజీ ఎమ్మెల్యేలు, ప్రముఖులు
- ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్‌ను అభినంధనలతో ముంచెత్తిన అతిథులు







కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 11): నిస్వార్థ సేవలతో పేదల హృదయాల్లో చెరగని స్థానం ఏర్పాటుచేసుకుంటున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినంధణీయమని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యేలు గుర్కా జైపాల్‌యాదవ్, వై. అంజయ్యయాదవ్‌లు కొనియాడారు. కోట్ల రూపాయల నిధులతో ఆపదలో ఉన్న పేదలను ఆదుకుంటున్న ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్‌ను అందరికి ఆదర్శమని వారు పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో శుక్రవారం జర్పుల రాధాకృష్ణ 5వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యేలు గుర్కా జైపాల్‌యాదవ్, వై. అంజయ్యయాదవ్, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, జడ్ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈసందర్భంగా రాధాకృష్ణ ట్రస్ట్ ద్వారా చేపట్టిన సేవా కార్యక్రమాలను ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ వివరించి మాట్లాడుతూ తన కుమారుడు రాధాకృష్ణ జ్ఞాపకార్థం ట్రస్ట్‌ను ఏర్పాటుచేసి పేదలకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా బడుగు, బలహీన వర్గాల కోసం ట్రస్ట్ నిబద్ధతతో పనిచేస్తోందని వివరించారు. సేవలు పొందిన ప్రజల మొహాల్లో ఆనందాన్ని చూస్తే తన కుమారుడు బ్రతికే ఉన్నాడని ఆనందపడుతున్నట్లు తెలిపారు. తన కుమారుని పేరు మీద అనేకమంది బడుగు బలహీన వర్గాలకు సహాయం చేస్తుండడంతనకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. తన కుమారుడి 5వ వర్ధంతి సందర్భంగా ఈ ఒక్క రోజున్నే కడ్తాల్ మండల కేంద్రంలో ఇటీవల మరణించిన 137 మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున 6 లక్షల 85వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. ట్రస్ట్ పేద మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన పాషా హసీనా దంపతుల కుమారుడి చదువుల కోసం 2లక్షల75వేల రూపాయల ఖర్చుతో 10వ తరగతి వరకు విద్యను ట్రస్టు ద్వారా ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఇటీవల ఆలయ అభివృద్ధికి దృష్టి సారించిన ట్రస్ట్ మండలంలోని గానుగుమర్ల తాండ గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాలో తుల్జా భవాని ఆలయ నిర్మాణానికి 51వేల రూపాయల విరాళంగా అందించగా, ముదివెన్, రానుంతల గ్రామాల్లో పెద్దమ్మ, తుల్జా భవాని ఆలయాలకి 25 వేల చొప్పున 50 వేల రూపాయల విరాళాన్ని అందజేశామని తెలిపారు అనంతరం గోలి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కొరకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినంధణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, రంగారెడ్డి జిల్లాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, గోవర్ధన్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్ మాజీ జడ్‌పిటిసి విజితారెడ్డి, మాజీ సర్పంచ్‌లు ముదివెంటి సులోచనసాయిలు, యాదయ్య, నర్సింహ్మా, రవీందర్‌రెడ్డి, పూజ దేవా , మాజీ ఎంపిటిసిలు ప్రియా రమేష్ , రంగయ్య, యాదయ్య, లాలయ్య, గోపాల్ నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యనాయక్ వివిధ గ్రామాల పేదలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే.. ప్రజల సమస్యలు పరిష్కరించండి

**షాద్‌నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ**




కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 11) : పోలీస్ స్టేషన్‌లోప్రజలు ఫిర్యాదు చేస్తే సమస్యను తక్షణమే పరిష్కరించాలని షాద్‌నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం కొందుర్గు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసిపి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రజలతో పోలీస్ సిబ్బంది స్నేహపూర్వకంగా ఉండాలని తెలిపారు. ప్రజలఫిర్యాదు చేసిన వెంటనే వారి సమస్యల పరిష్కరించాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి రక్షణ కల్పించాలని అన్నారు. పోలీసులపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవీందర్ నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## జల్ పల్లి పరిశుభ్రంగా ఉండాలంటే కార్మికులు ఆరోగ్యంగా ఉండాలి

**100 రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 11):జల్ పల్లి పురపాలిక ప్రాంతం పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా బాలాపూర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ సహకారంతో శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, మహిళా సంఘ సభ్యురాళ్ల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యంపై శ్రద్ధవహించాలన్నారు. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే జల్ పల్లి పరిశుభ్రంగా ఉంటుందన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో కార్మికుల సేవలు మరువలేనివని, నిబద్ధత విధులు నిర్వహిస్తూ మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచుతారని కొనియాడారు. మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే ప్రతి ఒక్కరి సేవలను గుర్తించి సమచిత గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్లు బాలమణి, సాయి కిరణ్, మున్సిపల్ డిఈ ఇస్రాత్ ఆయేషా, టిపిఓ హబీబ్ ఉనిస్సా, కాజా, ఇంజనీరింగ్ అధికారి రతన్, శానిటరీ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ మాసం గోరింటాకు వేడుకల్లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 11): తెలంగాణ సంస్కృతి సాంప్రదాయ గొప్పతనాన్ని,ప్రతిబింబిస్తుందినీ ఆషాడ మాసం గోరింటాకు ప్రతీక అని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్ గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాలరాజ్ ఆధ్వర్యంలో ఆషాడ మాసం గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, మహిళలు అందరినీ ఆప్యాయతతో పలకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన మహిళలు పాటలతో సందడి చేస్తూ కార్యక్రమాన్ని సంతోషంగా జరిపారు. జానపద గీతాలు, ఆటపాటల మధ్య గోరింటాకు వేడుకలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా రెడ్డి మాట్లాడుతూ...గోరింటాకు వేయడం అనేది స్నేహానికి, ప్రేమకు, శుభానికి ప్రతీక. ఈ సాంప్రదాయం మన తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుందినీ అన్నారు. ఆషాడ మాసం గోరింటాకు వేడుకలు ప్రతి ఒక్కరి కుటుంబానికి ఆనందం, ఆయుష్షు, ఆరోగ్యం తీసుకురావాలి అంటూ యావత్ తెలంగాణ మహిళా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై, ఆనందంగా గడిపారు. కార్యక్రమం అంతటాహర్షాతిరేకాలు, ఉత్సాహంతో కార్యక్రమం జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, సిద్దాల లావణ్య బీరప్ప, లలిత జగన్, విజయలక్ష్మి, భీమిడి స్వప్న జంగారెడ్డి, బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి, గుర్రం ప్రసన్న వెంకటరెడ్డి, జనగా భారతమ్మ కొమురయ్య యాదవ్, ఇందిరా దేవేందర్, సుర్విలత, నిర్మల, గాయత్రి, ఊర్మిళా రెడ్డి, సునీత రెడ్డి, స్వప్న రెడ్డి, శారద, రోహిణి రమేష్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కోఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచులు, సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు ఆయకట్టు పునర్నిర్మాణ పనులపై పరిశీలన



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 11)ః మణికొండ మున్సిపల్‌లోని ముస్కిన్ చెరువు ప్రాంతంలో నూతనంగా చెపట్టిన చెరువు ఆనకట్ట పునర్నిర్మాణ పనులను సంబంధిత అధికారులు ఎఈ. నరేంద్ర, మణికొండ మున్సిపల్ ఎఈ. అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా వర్షపు నీరు మరియు డ్రైనేజి నీటిని విడివిడిగా ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలనే దిశగా చర్చలు జరిపారు. అలాగే చెరువుకు సమీపంగా ప్రజా రవాణ సౌకర్యార్థం రోడ్డు నిర్మాణం కూడా చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి మాల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ మల్లేష్, మనికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కె.రామక్రిష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దొలు శ్రీరాములు, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్‌కుమార్, హబ్రూల్ మార్క్ వినిసియా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ నేతల సంబరాలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై11): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం క్యాబినెట్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడంతో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.శుక్రవారం సామాజిక న్యాయం కోసం కృషి చేసిన ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ.. పాలాభిషేకం చేసారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి క్యాబినెట్ ఆమోదించడం సంతోషకరమైన విషయన్నారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సరికొండ మల్లేష్, మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, నాయకులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగంధర్ గౌడ్, సయ్యజ్ అజీజ్,బొక్క సంజీవరెడ్డి,శేఖర్ గౌడ్,బాబు, దర్శన్, పాండురంగారెడ్డి, గాదే కుమార్, మోటే రమేష్, పాముల కృష్ణ, మహేందర్,చిందం శ్రీకాంత్, జగదీశ్,బంటారం శ్రీనివాస్ గౌడ్, నవీన్, మహేందర్,బురాన్ తదితరులు పాల్గొన్నారు.

# కళ కళ లాడుతున్న ఖరీఫ్ పంటలు...

- సుమారు 30వేల ఎకరాలకు పైగా పంటలు సాగు
- సాను కూలంగా వర్షాలు





**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 11):** మండలంలో ఖరీఫ్ పంటలు కళ కళలాడుతున్నాయి . సుమారు 30 రెవెన్యూ గ్రామాలల్లో సుమారు 41వేల ఎకరాలకు పైగా సాగు భూమి ఉండగా, అందుల్లో సుమారు 30 వేల ఎకరాలకు పైగ రైతులు పంటలు సాగుచేసినట్లు వ్యవసాయ అధికారుల ద్వార తెలస్తుంది. పెద్దేముల్ మండలంలోని నాగులపల్లి, మంబాపూర్, కందనెల్లి, ఇందూరు, తట్టెపల్లి, అడ్కిచెర్ల, రుద్రారం, ఆత్మార్, గోపాల్‌పూర్, పెద్దేముల్, మారేపల్లి,జనగాం, కొండాపూర్‌తో పాటు పలు గ్రామాలల్లో రైతులు పత్తి, కంది, మొక్క జోన్న, మినుము, పెసర, చెరుకు, పసుపుతో పాటు పలు రకాల పంటలు చేశారు.కాగ పత్తి, కంది పంటల సాగు సుమారు 20వేల ఎకరాలకు పైగ ఉందని వ్యవసాయ అధికారులు తెలియచేశారు.కాని పంటలకు తగ్గ మద్దతు ధర ఉంటే బాగుటుందని రైతులు అంటున్నారు. గత రెండు సంవత్సరాల నుండి సమయానికి ఎరువులు దొరకక నానా ఇబ్బందులు తప్పడం లేదని, మార్కెట్లో అధిక ధరలకు విక్రయాలు చేసిన పట్టించుకునే నాథుడు లేరని పలు గ్రామాల రైతులు అంటున్నారు.గత రెండు ఏళ్ల నుండి రైతులకు విత్తనాలతో పాటు ఎరువులు అందుబాటుల్లో ఉంచుతామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం తప్ప ఏది సక్రమంగా అమలు కావడం లేదని, ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఎరువులు సకాలంలో అందచేయాలని రైతులు కోరుతున్నారు.

# గోరింటాకు మేళాతో ఆషాఢోత్సవం

## కీసర అరుంధతి పాఠశాలలో మెహందీ ఫెస్ట్‌కు విశేష స్పందన



గోరింటాకు మేళాలో పాల్గొన్న మాజీ సర్పంచ్ మాధురి...

**కీసర,మేజర్ న్యూస్ జూలై,11):** కీసరలోని అరుంధతి ఉన్నత పాఠశాలలో శుక్రవారం "గోరింటాకు – మెహందీ ఫెస్ట్"ను ఆహ్లాదకరంగా నిర్వహించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి మాజీ సర్పంచ్, హరితసేన మహిళా విభాగం అధ్యక్షురాలు నాయకపు మాధురి వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసన్నతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గోరింటాకు పేస్ట్‌ను సిద్ధం చేసి చేతులకు అలంకరించుకున్నారు. విద్యార్థుల్లో భారతీయ సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడింది. ఉపాధ్యాయులైన ప్రతిమ, బిందు మాట్లాడుతూ – "ఆషాఢ మాసంలో గోరింటాకు వేసుకోవడం శరీరానికి శాంతిని, ఆరోగ్యాన్ని కలిగించడమే కాకుండా సాంప్రదాయ విలువలను తెలియజేస్తుంది" అని వివరించారు. ముఖ్య అతిథి మాధురి వెంకటేష్ మాట్లాడుతూ – "అరుంధతి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మన సంప్రదాయాలను విద్యార్థులకు అందించడంలో నిరంతరం



ముందుండుతున్నారు. వారి ప్రణాళిక, కృషి, ఆచరణ అభినందనీయం" అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వర్షిని, సుకన్య, భవాని, అనిత, సరితా, సాహిత్య, స్వరాజ్యలత తదితరులు పాల్గొన్నారు.

# సమన్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం:ఎమ్మెల్యే టిఆర్ఆర్



రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలకు పాలాభిషేకం చేస్తున్న పరిగి ఎమ్మెల్యే, బీసీ నాయకులు.

**పరిగి. మేజర్ న్యూస్ (జులై 11)**
అన్ని వర్గాలవారికి సమన్యాయం కేవలం ఒక్క కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాం మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి బొంతు రామ్మోహన్ తో కలిసి లోక్ సభాపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోటోలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించడం జరిగిందని దానికి అనుగుణంగా ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ క్యాబినెట్ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్డినెన్సు ద్వారా 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనమని తెలిపారు. అనంతరం టపాసులు పేల్చి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బ్లాక్ అధ్యక్షులు బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



టపాసులు పేలుస్తున్న బిసి నాయకులు.

# ఇంటి పట్టాలు పంపిణీ

## చేసిన భూమిని పరిశీలించిన ఎమ్మార్వో



**యాలాల మేజర్ న్యూస్:(జూలై 11)** మండల కేంద్రంలో గతంలో పేదలకు కేటాయించిన సర్వే నెంబర్ 220,289 ప్లాట్లను శుక్రవారం ఎమ్మార్వో వెంకటస్వామి పరిశీలించారు,మండల రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు, ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాజీ కో–ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ, ఏఎంసి డైరెక్టర్ గోనెగారి శ్రీనివాస్(చిన్న) కేవీపీస్ జిల్లా కార్యదర్శి మల్కప్ప, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బుగ్గప్ప,గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య, ఉపాధ్యక్షులు మోహిజ్,దూస చంద్రశేఖర్, గడ్డం రాములుగౌడ్, అప్పారావు, అనిల్, సుదర్శన్ (సూరి), ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి...

## కాంగ్రెస్ పార్టీ రాపోల్ గ్రామ కమిటి అధ్యక్షుడు గండు వెంకటేష్

**పరిగి. మేజర్ న్యూస్ (జులై 11).** సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ రాపోల్ గ్రామ కమిటి అధ్యక్షుడు గండు వెంకటేష్ అన్నారు. గ్రామంలో మురుగు కాల్వలపై గ్రామ పంచాయతీ సిబ్బందిచే బ్లీచింగ్ పౌడర్ వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తం ఉండాలని సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉంటాయన్నారు. అందుకోసం గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నట్లు తెలిపారు.



రాపోల్ గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్న గ్రామ కమిటి అధ్యక్షుడు గండు వెంకటేష్.

# బండి సంజయ్ జన్మదినం సందర్భంగా పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన మారుతి కిరణ్



**పరిగి. మేజర్ న్యూస్ (జులై 11)**
మానవసేవే మాధవసేవాని రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి అన్నారు. కేంద్ర హోమ్ శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం పరిగిలో రాష్ట్ర కిసాన్ మోర్చా మారుతి కిరణ్ బూనేటి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పరిగి ప్రభుత్వాసుపత్రిలో ( రోగులకు, సిబ్బందికి), పండ్లు, పులిహోర (అన్నదాన) , పరిధిలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతి కిరణ్ బూనేటి మాట్లాడుతూ ... బండి సంజయ్ గారిని ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బండి సంజయ్ కు సేవ భావం ఉందని పేర్కొన్నారు. బండి సంజయ్ స్ఫూర్తితోనే సమాజ సేవ చేస్తున్నామన్నారు. ఇకముందు విద్య, వైద్యం, ఆరోగ్యం పట్ల సేవకు అధిక ప్రాధాన్యతనిస్తూ సామాజిక స్పృహతో సమాజ సేవ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్స్‌కు ఆందోళన.... నిరుపేద లబ్ధిదారుల వెనుక ఎవరు...?

▸▸ ఏగు పెట్టారు... పక్క జరిగి చూస్తున్న వైనం ▸▸ లెనిన్ నగర్లో ఆసంపూర్తిగా డబల్ బెడ్ రూమ్స్

▸▸ 175 మందికి పట్టాల ఉన్నాట్లు..కేటాయించని ప్రభుత్వం ▸▸ గత ప్రభుత్వం 80 మందికి ఇచ్చి చేతులు దులుపుకున్న వైనం

▸▸ ఎన్నాళ్ళు చూస్తామని... రాత్రి, రాత్రి కి డబల్ బెడ్ రూమ్‌లో చేరిన లబ్ధిదారుల ఆందోళన







బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 11): మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని29 వ డివిజన్ లేనిన్ నగర్ వాటర్ ట్యాంక్ దగ్గర ఉన్న సర్వే నెంబర్ 119 లో అసంపూర్తిగా నున్న డబల్ బెడ్ రూమ్స్ కు ఎవరో చెప్పిన మాటలు విని నిరుపేదలు ఇండ్లల్లో చేరి ఆందోళన చేపట్టారు. చేరిన లబ్ధిదారులను కొంత మందినీ అడిగి తెలుసుకున్నా పలువురు అధికారులు. ఆ నిరుపేదలు వలస వచ్చి ఎన్నో ఏళ్ల నుండి గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నపుడు ఆనాటి ప్రభుత్వం కొందరికి ఓట్టు బ్యాంకు చేయించి, నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్స్ ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అంతకన్నా ముందు దాదాపు 2010 నుండి 2013లోపూ జీవన సాగిస్తున్న 255 మంది కి డబల్ బెడ్ రూమ్ లను 7 బ్లాకులగా నిర్మాణం చేయడానికి మంజూరు చేశారు. ఇప్పటివరకు ఐదు బ్లాగులను పూర్తి చేసి 80 మందికి లాటరీ పద్ధతిలో వచ్చిన లబ్ధిదారులకు ఇండ్లను మాజీ మంత్రి నేటి శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా పొజిషన్ పట్టా అందజేయడం జరిగిందన్నారు. అప్పటి నుండి ఇప్పటివరకు 175 మందికి ఇల్లు పట్టాలు జిరాక్స్ మాత్రమే ఇచ్చారని, మిగిలిన లబ్ధిదారులకు మూడు బ్లాకులు పూర్తి చేసి ఆ ఇండ్లను కూడా అందిస్తామని గత ప్రభుత్వ హామీ ఇచ్చిందినీ పలువురు అన్నారు. ఇన్ని సంవత్సరాలు గడిచిన డబల్ బెడ్ రూమ్ లు ఇండ్లు పూర్తి చేయకుండా తాత్సారం చేస్తున్న నేటి ప్రభుత్వంపై బాధితులు ఆగ్రహానికి గురై డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు అసంపూర్తిగా ఉన్న ఇంట్లోకి చేరి ఆందోళన చేపట్టారు. వెంటనే మాకు కేటాయించిన ఇండ్ల పొజిషన్ ఇవ్వాలని లేనియెడల ఆత్మహత్యకు పాల్పడతామని ఆవేదంతో వ్యక్తపరుస్తూ హెచ్చరిస్తున్నారు.

★బాలాపూర్ తాసిల్దారు మాట్లాడుతూ.. లబ్ధిదారులు మీకు కేటాయించిన ఇండ్లు మీకు ఇవ్వడానికి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి డబల్ బెడ్ రూమ్ లు కేటాయిస్తామని తెలిపారు. అనర్హులు ఎవరైనా డబల్ బెడ్ రూమ్ లను ఆక్రమించి ఆందోళన చేస్తే వారిపై కేసు నమోదు చేసి, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

★ మీర్ పేట్ సిఐ నాగరాజు మాట్లాడుతూ....డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసంపూర్తిగా ఉండడం మీకంత తెలుసు, ప్రభుత్వానికి ప్రజల ఆందోళన విధానాన్ని తెలియజేసి తొందర్లో తాసిల్దార్, హౌసింగ్ బోర్డ్ అధికారులు మీకు తెలుపుతారు. ఎవరైనా లబ్ధిదారులు తొందరపడకుండా స్థానిక వాళ్ళు చెప్పిన మాటలు వినకుండా ఎవరికి డబ్బులుగాని ఇచ్చి మీరు డబల్ బెడ్రూం ఇంట్లో ఉండడం గానీ, మీరు మీరు కొట్లాడుకోవడం చేసుకోకుండా ఉండాలని, మీకు న్యాయం జరిగేటట్లు చేస్తామని పేర్కొన్నారు. అప్పుడు లబ్ధిదారులైన వార్లును సముదాయించి అక్కడనుండి అదికారులు వెళ్లిపోయారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు ఘనస్వాగతం

★సుప్రీంకోర్టు సి.జె జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌కు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికిన ప్రముఖులు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూలై 11): రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌కు శుక్రవారం సాయంత్రం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌తో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పగిడిగంటం నర్సింహ్మలకు రాష్ట్ర హై కోర్టు ఆక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్‌పాల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు, డీజీపీ డాక్టర్ జితేందర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, సైబరాబాద్ కమీషనర్‌తో పాటు ఏ.జి. సుదర్శన్‌రెడ్డి తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

## మునిసిపాలిటీ ప్రజలు వారి హక్కులతో పాటు బాధ్యతగా మెలగాలి మున్సిపల్ కమిషనర్ శంకర్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 11 ) ఆమనగల్లు మునిసిపాలిటీ ప్రజలు వారి హక్కుల తో పాటు బాధ్యతగా మెలగాలి అని మున్సిపల్ కమిషనర్ శంకర్ అన్నారు. పట్టణంలోని నవ చైతన్య కాలనీ లోని యుపిఎస్ పాఠశాల ఆవరణలో ఉన్న బోరు మోటర్ తరచూ రిపేర్ కావడంతో కాలనీవాసులు పలుమార్లు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదుల మేరకు సానిటరీ ఇన్స్పెక్టర్ ఎల్లయ్య, వాటర్ మ్యాన్లు గణేష్, అభిరామ్ తో కలిసి ఆయన కాలనీలో పర్యటించి కాలనీ ప్రజలతో నేరుగామాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోరు మోటర్ తరచూ కాలిపోవడానికి కాలనీవాసుల తప్పిదాల వల్లే బోరు మోటర్ రిపేర్ అవుతున్నట్లు ఆయన చెప్పారు, బోరు మోటర్ కు అధికలోడు తో పాటు పుల్లలు పెట్టి వాడుకోవడంతో అధిక మొత్తంలో నల్లాలు వేయడం, పైపుకు సైజుకు మించి రంధ్రాలు చేయడం తో తరచూ రిపేర్ అవుతున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటికైనా కాలనీవాసులు ప్రతిసారి బోర్ మోటర్ పై ఆధారపడకుండా నీటి సంపులు ఏర్పాటు చేసుకొని ఒకేసారి సంపుల నిండా నీళ్లు నింపుకొని నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని పట్టణ ప్రజలకు ఆయన సూచించారు.

# వైన్‌షాపు ఎదుట అడ్డగోలుగా పార్కింగ్ – పట్టించుకోని అధికారులు

▸▸ వాహనాలు రోడ్డు పైనే పార్క్ చేసి మద్యం కొరకు వెళ్తున్న వాహనదారులు ▸▸ తరుచు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా పట్టించుకోని అధికారులు



కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూలై 11): నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో రద్దీగా వుండే కొత్తూర్ బైపాస్ రోడ్డులో లక్ష్మిదుర్గ వైన్‌షాపు ఎదుట వాహనాలను అడ్డగోలుగా పార్కింగ్ చేస్తుండడంతో తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మద్యం కొరకు వచ్చే ద్విచక్ర వాహనదారులతో పాటు లారీలు, డిసిఎం, కార్ల వంటి వాహనాలను సైతం బైపాస్ రోడ్డులో వైన్‌షాపు ముందు అడ్డగోలుగా పార్క్ చేసి మద్యం కొరకు వెళ్తుండడంతో ఈ రహదారిపై రాకపోకలు సాగించే ఇతర వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి దాపురించినట్లు వారు పేర్కొంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే బైపాస్ రోడ్డుపై వైన్‌షాపు ముందు అడ్డగోలుగా వాహనాల పార్కింగ్ ను నిలువరించాల్సిన ట్రాఫిక్ పోలీసులు గాని సదరు వైన్‌షాపు నిర్వాహకులు గాని పట్టించుకోకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు స్థానికులు పలువురు మీడియాతో వాపోయారు. సంబంధితశాఖల అధికారులు వెంటనే స్పందించి లక్ష్మిదుర్గ వైన్స్ ఎదుట వాహనాల అడ్డగోలు పార్కింగ్‌ను నిలువరించి ప్రజలు, వాహనదారులకు ప్రమాదాలు చోటుచేసుకోకుండ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## చెత్తను ఇంట్లోనే కంపోస్ట్ చేసుకోవచ్చు : మాజీ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్ న్యూస్ ( జులై 11)ఇంట్లోనే తడి పొడి చెత్తను వేరు చేసి కంపోస్ట్ చేసుకోవచ్చని నార్సింగి మున్సిపల్ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ఉషారాణి వెల్లడించారు. శుక్రవారం నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళికలో భాగంగా 17వ వార్డులో హోం కంపోస్టింగ్ ఇంట్లో నే ఎలా తయారు చేయాలో అనే విషయంపై వార్డు అధికారి మంజుల వివరించడం స్థానిక మహిళలకు వివరించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ ఉషారాణి పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా లు తమ నివాసాల్లోనే తడి పొడి చెత్త ను వేరు వేరు చేసి డబ్బాలలో వేసి ఇంట్లో నే హోమ్ కంపోస్టింగ్ చేసుకోవాల్సిందిగా కోరారు. దీనివలన చెత్త సమస్య చాలా వరకు తగ్గుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆర్పి సోనీ,స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఎయిర్‌పోర్ట్ సిటీలో అక్రమంగా రోడ్డు కబ్జా చేస్తున్నారు

**శంషాబాద్ బీజేపీ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పి. బల్రాజు**



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 11) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని చిన్నగోల్కొండ గ్రామ రెవెన్యూలోని "న్యూ ఏర్పోర్టు సిటీ" వెంచర్లో గల "కాకతీయ వోల్టేజ్ హెూం" అనే ఒక ప్రైవేటు సంస్థకు చెందిన వారు వారికి సంబంధించిన డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంక్, నిర్మాణం కోసం నిరంతరం ప్రజలు వాడుకొనే ముప్పై అడుగుల (30 ఫీట్లు) రోడ్డుని అక్రమంగా ఆక్రమించి గుంతలు తవ్వి సెప్టిక్ ట్యాంక్ నిర్మించి వారి డ్రైనేజీకి సంబంధించిన నిర్మాణం నిర్మించారు. అదేకాకుండా... వారికి సంబంధించిన గేటు మెట్ల కోసం రోడ్డును ఆక్రమించి అడ్డంగా నిర్మించారు. రోడ్డును ఆక్రమించి నిర్మాణం ఎలా చేస్తారు, ఇదెక్కడి న్యాయమని అడిగితే ప్రత్యేకంగా భౌతిక దాడులకు దిగుతూ బెరిస్తున్నారు. ఈ విషయంపై శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని వెంటనే ఈ అక్రమాన్ని ఆపి బాధ్యులైన సదరు కాకతీయ వోల్టేజ్ హెూం సంస్థ వారిపై శాఖాపరమైన చట్టరీత్యా చర్యలు తీసుకోకుని ప్రజలు నిరంతరం నడిచే రోడ్డును యధావిధిగా చేయాలనీ... శంషాబాద్ మున్సిపల్ బీజేపీ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పి.బల్రాజు, ఆద్వర్యంలో చిన్నగోల్కొండ గ్రామస్తులు శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావ్ కి వినతి పత్రం సమర్పించారు. వెంటనే వీరిపై చర్యలు తీసుకోవాలని లేదంటే జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని బాల్రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రార్డుమెంబర్ సురేష్, ఎల్. యాదయ్య, బి. వెంకటేష్, పి. నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది

- బీసీలకు 42శాతం రిజర్వేషన్‌తో
- పెద్దేముల్‌లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 11)ః కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని... బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి కెబినెట్‌లో అమేదించడం హర్షణీయ మని తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, టీపీసీసీ మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర క న్వీనర్ రియాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ మహిళ అధ్యక్షురాలు శోభరాని, పెద్దేముల్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు విద్యాసాగర్‌తో పాటు పలువురు నాయకులు తెలియచేశారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుతల్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు అమేదించడంతో పెద్దేముల్ మండల కేంద్రంలోని బస్టాండ్‌లో బాణ సంచాలు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బీసీలకు జనాబా పరంగా కుల గణన చేసి 42శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామన్న మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి అమలు చేయడం జరిగిందన్నారు. స్థానిక సంస్థలు ,ఎంపీటీసీ, జడ్పీటీసీలు పోటి చేయడానికి మంచి ఆవకాశం కలిగిందన్నారు.వచ్చె ఎన్నికల్లో బీసీలకు న్యాయం జరుగుతుందని పలువురు తెలియచేశారు. ఎన్నికల్లో హామి ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దన్నారు.వచ్చె ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అధిక సంఖ్యలో గెలుపించుకోవాలన్నారు. అదే విదంగా మండలంలోని పలు గ్రామాలల్లో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాలాభిషేకాలు చేశారు.

ఈ కార్యక్రమంలో పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ కోహీర్ రవి శంకర్,పెద్దేముల్ గ్రామ కమిటి అధ్యక్షుడు దాసరి నర్సిములు, పెద్దేముల్ మాజీ ఉప సర్పంచ్ కోహీర్ గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఫయాజ్, బోయిని ఆంజి, రాము నాయక్, రవి నాయక్, కోళ్ల పెంటప్ప, బ్యాగరి మల్లెశం, బ్యాగరి మల్లప్ప, కుమ్మరి సాయిలు, ఉప్పరి సాయిబాబ, ఆంజనేయులు, మేజంతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

– జిల్లా టీబీ పోగ్రాం అధికారి రవిద్రయాదవ్





పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 11)ః

టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా టీబీ పోగ్రాం అధికారి, డిప్యూటి డీఎంహెచ్ఓ రవిద్ర యాదవ్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో నిర్వహించిన టీబీ ముక్త్ అభియిన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అథితిగా హజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తపోటు, హెచ్ఐవి, మదుమేహం, మధ్యపానం, ఆల్కహల్, దూమపానం, డయాలసిన్, క్యాన్సర్, బరువు తక్కువ ఉన్నవారు, 60 సంవత్సరాలు వై బడిన వంటి వారికి తదితర వ్యాధుల గురించి అవగాహణ కల్పించారు. ఈ వ్యాదులల్లో టీబీ లక్షణాలు ఉన్నవారికి క ళ్లే పరీక్షలు నిర్వహించిన ఆనంతరం ఎక్స్ రే కోరకు ప్రభుత్వ ఆసుపత్రికి పంపిచడం జరుగుతుందన్నారు. వ్యాది నిర్ధారణ అయితే 6 నెలల వరకు ఉచిత మందులు , రోగుల పోషణ కొరకు రూ.1000 ఇవ్వటం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలల్లో అవగాహణ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు ప్రత్యేక సిబ్బందిని కూడ ప్రభుత్వం నియమించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దేముల్ డాక్టర్ బుచ్చిబాబు. డాక్టర్ శ్వేత యాదవ్, హెచ్ఎల్‌పీలు ప్రమేద్ కుమార్, రసూల్, పీహెచ్ఎన్ అరుణకుమారి, సూప్రవైజర్ సుగుణ, ఏఎన్ఎం కవిత, ఆశా వర్కర్‌లు భాగ్యలక్ష్మి, పుధాబ.ంచాయతి కార్యదర్శి సంజీవ్‌కుమార్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# జనాభా పెరుగుదలపై ప్రజలకు బాధ్యత తెలియజేయాలి

: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సీ.ఉమా గౌరీ

- ప్రపంచ జనాభా దినోత్సవం అవగాహన కార్యక్రమం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 11): ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరీ హాజరై, "జనాభా పెరుగుదల గణాంకం కాదని, అది భవిష్యత్తుపై బాధ్యతను గుర్తు చేసే అంశమని" అన్నారు.

**కుటుంబ నియంత్రణపై స్పష్టమైన దృష్టికోణం**

కుటుంబ నియంత్రణ అనేది మాతా–శిశు ఆరోగ్యం పరిరక్షణకు, సమాజ భద్రతకు, వ్యక్తిగత నిర్ణయాధికారానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య విద్య, ప్రణాళికాబద్ధ జీవనశైలి గురించి అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

**వనరులపై ఒత్తిడి పెరుగుతోంది**

ఆహారం, నీరు, ఆరోగ్యం, విద్య వంటి అవసరాలపై జనాభా పెరుగుదల తీవ్ర ఒత్తిడిని కలిగిస్తోందని, నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యలు మరింత భీకరమవుతున్నాయని పేర్కొన్నారు.

**ఉత్తమ సేవలకూ పురస్కారాలు**

జిల్లాలో విశిష్ట వైద్య సేవలు అందించిన ఉద్యోగుల కు ఈ సందర్భంగా మెరిట్ సర్టిఫికెట్లు, మెమెంటో లు అందజేశారు. ఈ కార్యక్రమంలో,డాక్టర్‌లు శోభ, సత్యవతి, చంద్రకళ, గీత, మల్లేశ్వరి, కౌశిక్, ఎర్రగిన్నల విజయ్ కుమార్, లింగాల అక్షయ్ కుమార్, కమల్, పిహెచ్‌సిలు, యుపిహెచ్‌సిలకు చెందిన వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# అనుమతి లేని తరగతులు, అధిక ఫీజులు...

- ప్రైవేటు పాఠశాలలపై ఫిర్యాదుల వెల్లువ
- కీసరలో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు
- తల్లిదండ్రులకు యంఆర్సీ కీసర విజ్ఞప్తి

**కీసర,మేజర్ న్యూస్ (జూలై 11):** కీసర మండల పరిధిలోని ప్రైవేటు పాఠశాలలపై అనేక రకాల ఫిర్యాదులు వ్యక్తిగతంగా, పత్రికల ద్వారా వెలుగు చూస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం క్రమశిక్షణ చర్యలకు శ్రీకారం చుట్టింది. అనుమతి లేని తరగతుల నిర్వహణ, నిర్బంధంగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్, టైలు, బాడ్జిలు అమ్మకాలు, ఫిట్‌నెస్ లేని బస్సులు, లైసెన్స్ లేని డ్రైవర్లు, విచ్చలవిడిగా ఫీజుల వసూలు, కట్టనివారికి శిక్షలు, పాఠశాల సమయాల్లో నిర్మాణ పనులు వంటి సమస్యలపై అధిక సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయి.ఈ నేపథ్యంలో మండల విద్యా అధికారి జమదగ్ని ఆదేశాల మేరకు యంఆర్సీ కీసర కేంద్రంలో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశారు. కీసర మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులు పై అంశాల్లో ఎలాంటి ఫిర్యాదులైనా లిఖిత పూర్వకంగా యంఆర్సీ కీసరలో సమర్పించి రసీదు పొందాలి. ఫిర్యాదుల స్వీకరణకు సాయి కిరణ్ (యంఐఎస్), గ్రీవెన్స్ సెల్ ఇంచార్జ్‌గా నియమితుల య్యారు. ఆయనను 82477 35756 నంబర్ ద్వారా సంప్రదించవచ్చు. తల్లిదండ్రుల సహకారంతోనే పిల్లలకు ఉత్తమ విద్యా వాతావరణం కల్పించవచ్చని ఎంఈఓ జమదగ్ని పేర్కొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

## ఎస్ఐ రమేష్ కుమార్



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 11)**ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని బొంరెడ్డి పల్లీ గ్రామానికి చెందిన దండు రాములు అనే వ్యక్తి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా పోలీసులు తనిఖీ చేయగా ఎలాంటి అనుమతి పత్రాలు చూపించక పోవడంతో ట్రాక్టర్‌ను పోలీసు స్టేషన్‌కు తరలించి డ్రైవర్,ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా కఠినంగా శిక్షిస్తామని పేర్కొన్నారు.

# కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...

- బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్
- అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరిస్తా



బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్‌కు వినతి పత్రం అందజేస్తున్న దేవేందర్ నగర్ కాలనీవాసులు

**మేడిపల్లి, మేజర్ న్యూస్( జూలై 11):**

బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని 13వ డివిజన్ దేవేందర్ నగర్ ఫేస్ టు కాలనీ సమస్యలపై డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జెన్న రాజు ఆధ్వర్యంలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కు దేవేందర్ నగర్ కాలనీ పేస్ - 2 కాలనీ వాసులు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... కాలనీలో సమస్యలు నా దృష్టికి తీసుకు వస్తే అధికారులతో మాట్లాడి అట్టి సమస్యలను పరిష్కార దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ నగర్ కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్, బైరుగొండ భూపాల్, బైరు మధు, బడిక సోములు, కర్రె బీరప్ప, సాయి, నాగరాజు, మాచర్ల రాజు, రాములు, హరిబాబు, సైదులు, రాజేష్, అనిల్,సోమయ్య, ఐలయ్య జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి క్రమశిక్షణ శ్రద్ధ, నిబద్ధత, విద్యను అభ్యసించాలి...

▸ విద్యాభివృద్ధికి అన్ని సౌకర్యాలు కల్పిస్తాం ▸ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (జూలై 11):** ప్రతి విద్యార్థి శ్రద్ధ, నిబద్ధత, శ్రద్ధ నిబద్ధతతో విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అన్నారు. శుక్రవారం నాడు బొంరాస్ పేట్, దుద్యాల్ మండల పరిధిలోని అకింపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటర్మీడియట్ కళాశాల భవనాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న కళాశాలలను తనిఖీ చేసి, విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...., మండల పరిధిలోని విద్యార్థుల సౌకర్యార్థం జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సదా అవకాశాన్ని ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఇంటర్మీడియట్ విద్యతోపాటు ఎంసెట్, నీట్, ఐఐటి పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు వీలుగా శిక్షణ కేంద్రాలను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ సందర్భంగా అధ్యాపకుల విద్య బోధనను పరిశీలించి విద్యార్థుల సమస్యలపై కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం పోలేపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం అభివృద్ధిలో భాగంగా, చేపడుతున్న నూతన పనులను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఆలయ చైర్మన్, జయరాములు, ఈవో రాజేందర్రెడ్డి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ చంద్రారెడ్డి, ఎంపీడీవో వెంకన్న గౌడ్, దుద్యాల మండల నాయకులు యుగంధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు సురేష్, అలయ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

## అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి



అధికారులతో మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి

**పూడూర్ మేజర్ న్యూస్ (జూలై 11)ః** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు రాని వారు నిరసన పడొద్దన్నారు. రాబోయే రోజుల్లో మిగతా వారందరికీ విడతల వారీగా కేటాయిస్తామని తెలిపారు. నిర్ణయిత సమయంలో ఇందిరమ్మ ఇళ్లను దృఢంగా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లలో అవకతవకలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు.

# బీసీ రిజర్వేషన్లపై క్యాబినెట్ నిర్ణయం హర్షణీయం



- ఇది బీసీల సమిష్టి విజయం
- చట్టపరమైన ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే
- విద్యా ఉద్యోగ కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా 42% రిజర్వేషన్లను కల్పించాలి
- కామారెడ్డి డిక్లరేషన్ పూర్తిగా అమలు చేయాలి
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్

తాండూరు మేజర్ న్యూస్:( జూలై 11)
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ పేర్కొన్నారు బీసీ రిజర్వేషన్ల అమలు కోసం పంచాయతీరాజ్ చట్టం 2018 సవరించి ఆర్డినెన్స్ తేవడం ద్వారా రిజర్వేషన్లు వర్తింపజేయాలని నిర్ణయాన్ని సాగతిస్తున్నామని జాతీయ బిసి సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మరియు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీల సమిష్టి విజయం అని అన్నారు తెలంగాణ క్యాబినెట్ ఆర్డినెన్స్ తీసుకోవడం ఇది కేవలం మొదటి అడుగు మాత్రమేనని చట్టపరమైన ఇబ్బందులు ఎలాంటి అడ్డంకులు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలుయ్యేలా ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని అదేవిధంగా అన్ని వర్గాల వారు రాజకీయాలకు అతీతంగా సహకరించాలని కోరారు. ఎన్నికలకు ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లతో పాటు విద్య,ఉద్యోగ,కాంట్రాక్ట్ లకు కూడా రిజర్వేషన్లను కల్పించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పిన విధంగా అన్ని హామీలను అమలు చేసేందుకు ఒక ప్రకటన విడుదల చేయాలి కొత్తగా 22 వేల 33 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలన్న మంత్రివర్గ నిర్ణయంలో బీసీలకు 42 శాతం ఉద్యోగ రిజర్వేషన్లు కల్పించాలి అని రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు

# వ్యవసాయ బావిపైన ప్రమాదకరంగా బహుళ అంతస్తులు నిర్మాణం

- 100 ఫీట్ల రోడ్డు మాస్టర్ ప్లాన్ ఉన్నపటికీ అనుమతులను కూడా తీసుకోకుండా బరితెగించి నిర్మాణ పనులు చేపడుతున్నారు
- నిర్మాణ పనులను అడ్డుకోవలసిన టౌన్ ప్లానింగ్ అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయారని స్థానికుల ఆరోపణ



**గండిపేట్, మేజర్ న్యూస్ ( జులై 11)** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాదారులు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలను చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ ప్రాంతంలో డిస్కవరీ స్కూల్ ప్రక్కన ఒక నిర్మాణ దారుడు ఏకంగా వ్యవసాయ బావిపైనే నాలుగు అంతస్తుల బహుళ నిర్మాణాన్ని చేపడుతున్నారు. బావి పైన నిర్మాణం చేపట్టడం ప్రమాదకరమని తెలిసి కూడా బరితెగించి పనులను చేపడుతుండడంతో స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులపై మండిపడుతున్నారు. ప్రమాదకరమైన స్థలంలో నిర్మాణం చేపడితే ఏదైనా అనుకోని విపత్తు జరిగినప్పుడు. ఆ నిర్మాణం కుప్పకూలితే ఎవరు దీనికి బాధ్యులు అని ప్రశ్నిస్తున్నారు? ఇలాంటి నిర్మాణాలను గుర్తించి అడ్డుకోవలసిన టోన్ ప్లానింగ్ అధికారులు మామూళ్ల మత్తులో మునిగి అక్రమ నిర్మాణదారులకు సహకరించడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ప్రమాదం జరిగినప్పుడు హడావిడి చేసే దానికన్నా ముందే ఇలాంటి నిర్మాణాలను అడ్డుకోవాలని కోరారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు :ఎమ్మెల్యే యాదయ్య

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 11) ః** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. నియోజకవర్గంలోని చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్ మండలాలకు చెందిన 52మందికి మంజూరైన రూ. 23లక్షల 80వేల500లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఇందిరమ్మ మహిళా శక్తి పథకం, రేవంతన్న భరోసా పథకం కింద 21మంది మైనార్టీ కింద కుట్టు మిషన్లు, మహ్మద్ గోరిబి, మహ్మద్ గౌస్ లబ్దిదారులకు రూ. 5లక్షల ఎల్‌వోసి, నవాబుపేట్ మండలం ముబారక్‌పూర్ గ్రామానికి చెందిన మేకల శ్రీకాంత్,సాయిహర్షిత కులంతర వివాహం చేసుకున్న లబ్దిదారులకు రూ. 2లక్షల50వేల చెక్కును శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి అగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి. శ్రీనివాస్‌గౌడ్, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, సీనియర్ నాయకులు బల్వంత్‌రెడ్డి, షాబాద్ దర్శన్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ పీసరి సురేందర్‌రెడ్డి, ముడిమ్యాల సొసైటి వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, మాజీ సర్పంచులు జనార్దన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గుండాల రాములు, రవీందర్‌రెడ్డి, కుమ్మరి చెన్నయ్య, మండల యూత్ అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, నరేందర్ తదితరులు ఉన్నారు.



లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

కుట్టు మిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే




# బోనాల సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాట్లు




**జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 11):** బోనాల పండుగను పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీ సబితా ఇంద్రారెడ్డి కాలనీ ముత్యాలమ్మ ఆలయాన్ని కమిటీ సభ్యులు అందంగా తీర్చిదిద్దారు. ఆలయ సమీపంలో మున్సిపల్ సిబ్బంది సహకారంతో మొరం మట్టి వేయించి, ఆలయ ప్రాంతం చుట్టూ పరిశుభ్రం చేయించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటేషన్ అధికారి శ్రీనివాస్, సిబ్బంది బి కుమార్, కాలనీ నాయకులు నాగభూషణం, సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

● మెరుగైన వైద్య సేవలకు సీఎం రిలీఫ్ ఫండ్ దోహదం

● కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

**కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 11):**
అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించిన ఆయన కొడంగల్‌లో అధికారులతో కలిసి ఇందిరమ్మ నమూనా ఇంటి ప్రారంభోత్సవం, రూ. 45 కోట్లతో పెద్ద చెరువు కట్ట అభివృద్ధికి శంకుస్థాపన, కడా కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నీ రంగాల్లో వెనకబడిన కొడంగల్ ప్రాంత అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి కోట్లాది రూపాయల మంజూర్‌తో ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూర్‌తో సొంతింటి కలను సాకారం చేస్తుందన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్‌తో అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో ఉషశ్రీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లు రాజేశ్‌రెడ్డి, వార్ల విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ




చైర్మన్ అంబయ్యగౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్‌రెడ్డి, ఎన్. ప్రశాంత్, రఘువర్ధన్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, కృష్ణంరాజు, సత్యనారాయణరెడ్డి, జయక్రిష్ణ, దేశ్యానాయక్, నయీమ్, ఆసిఫ్‌ఖాన్, రామ్‌రెడ్డి, శంకర్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, తార్యానాయక్, కృష్ణంరాజు, జీ.రాము, అశ్వాఫ్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరేలా కృషి చేయాలి....

● ఇంటర్మీడియట్ జిల్లా అధికారి ఎన్.శంకర్



నవాబ్ పేట్, మేజర్ న్యూస్ (జూలై 11 ):విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరేలా కృషి చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్ అన్నారు. శుక్రవారం నవాబ్ పేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపన్యాసకులు, విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యున్నత విద్యార్హతలు కలిగిన, అత్యంత బోధనానుభవం కలిగిన ఉపన్యాసకులున్నారని వారి సేవలను ఉపయోగించుకోవాలన్నారు. కళాశాల లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ ఈ సీ, ఎం ఈ సీ గ్రూపులు ఇంగ్లీష్, తెలుగు మీడియంలు ఉన్నాయని నవాబుపేట్ మండలంలోని విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలంటే కష్ట పడి చదవాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎప్ సెట్, నీట్, జె ఈ ఈ శిక్షణ ఇస్తామన్నారు. ఫిజిక్స్ వల్లా ద్వారా, ఖాన్ అకాడమీ ద్వారా పోటీ పరీక్షలకు సంబందించి ఆన్లైన్ తరగతులు కూడా నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే సైన్స్ విద్యార్థులకు ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులలో పూర్తి ఫీజు రిఎంబర్స్మెంట్ పొందవచ్చునని అన్నారు. అనంతరం కళాశాల రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్వర స్వామి, కొడంగల్ ప్రిన్సిపాల్ నర్సింహా రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులలో వేగం పెంచాలి...

**అధికారులను కోరిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల పరిశీలన**

**మేడిపల్లి, మేజర్ న్యూస్ (జూలై 11):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 1వ వార్డులో రూ. 80 లక్షల వ్యయంతో అయోధ్య నగర్ నుండి సుమ కాలనీ మీదుగా చెరువు వరకు చేపట్టిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పైపులైన్ పనులలో వేగం పెంచాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధికారులను కోరుతూ, కాలనీ ప్రజలతో కలిసి పనులను పరిశీలించారు. వర్షాల కాల నేపథ్యంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని కాలనీ పరిధిలోని ప్రజలు తమ తమ ఇండ్లకు వ్యక్తిగత లైన్లను అధికారుల, కాంట్రాక్టర్ సమన్వయంతో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఎంతటి వరదలు వచ్చినా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుతో అయోధ్య నగర్, సుమా కాలనీ ప్రజలకు వరద నీటి సమస్య తలెత్తదన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని, మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య నిర్వహణ క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. అలాగే సీసీ రోడ్డు పునర్నిర్మాణం పనులను కూడా త్వరగా పూర్తి



చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల, బీఆర్ఎస్ నాయకులు, సుమ కాలనీ అధ్యక్షులు పన్నాభాయ్, ఖైసర్, అక్షిత్ యాదవ్,శ్యామ్ రావు, చంద్రశేఖర్, శరత్, అనిల్, బాబూరావు, రామకృష్ణ రావు, జ్యోతి, శారదా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరవేయాలి...



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 11)**
కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరవేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి. ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనక మొగులయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కుసుమ సముద్రం, అనంతసాగర్ గ్రామాలలో నూతన గ్రామ కమిటీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కుసుమ సముద్రం గ్రామ కమిటీ అధ్యక్షునిగా దేగ కేశవులు, అనంతసాగర్ గ్రామ అధ్యక్షుడిగా యువ నాయకుడు చిల్ల రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, ఎస్టీసెల్ జిల్లా నాయకులు రవీందర్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామచంద్రయ్య, భరత్ కుమార్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మహేష్, నాయకులు కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## మండల ఉత్తమ వైద్యాధికారిణిగా మాధురి



ఉత్తమ మండల వైద్యాధికారిణిగా అవార్డు తీసుకుంటున్న మాధురి

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 11)**
వికారాబాద్ జిల్లా ఉత్తమ మండల వైద్యాధికారిణిగా కుల్కచర్ల మండలం వైద్యురాలు మాధురి ఎంపికయ్యారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఉత్తమ వైద్యాధికారిణిగా జిల్లా వైద్య అధికారి లలితా దేవి చేతుల మీదగా మాధురి ఉత్తమ వైద్యాధికారిణిగా ప్రశంస పత్రాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఉత్తమ వైద్యాధికారిణి అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందని మండలంలో ఉత్తమమైన సేవలో అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లా ఉత్తమ స్టాఫ్ నర్సులుగా ఫాతిమా, సాజన్ అవార్డులు అందుకున్నారు.

## వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలు నడపాలి : ఎస్ఐ రమేష్ కుమార్



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 11)** వాహనదారులు ప్రయాణించే సమయంలో వాహనం నడిపే వారితోపాటు వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వాహనదారులను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ద్విచక్ర వాహనాలు నడిపే వారు విధిగా హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలి అన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, మైనర్ విద్యార్థులకు వాహనాలు ఇవ్వరాదన్నారు. రోడ్డుపై సూచించిన నిబంధనలను పాటిస్తూ వేగాన్ని తమ అదుపులో ఉంచుకొని వాహనాలను నడపడం శ్రేయస్కరం అన్నారు. నిత్యం రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకున్న వారి సంఘటనలను గుర్తు చేసుకుంటూ వాహనదారులు సురక్షితంగా వాహనాలు నడుపుతూ గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక పోలీసులు ఖాజా, మొగులయ్య, సత్తయ్య తదితరులు ఉన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు**



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 11)**
ఆధ్యాత్మికతలతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చాపలగూడెంలో వైభవంగా జరుగుతున్న బోనాల పండుగ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మిక కార్యక్రమాల వల్ల గ్రామాలలో శాంతియుత వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు. అమ్మవారి కరుణ కటాక్షాలు గ్రామంపై ఉండి ప్రజలందరూ క్షేమంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, స్థానిక నాయకులు గోపాల్, సిద్దయ్య, బుగ్గయ్య శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలన్నీ ఒకే గొడుగు కిందకు విద్యా కమిషన్ సభ్యుడు వెంకటేష్




ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 11) రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి ప్రైవేటు కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తుందని తెలంగాణ విద్యా కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్ అన్నారు. ఆమనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ను శుక్రవారం ఆయన సందర్శించి పాఠశాల, కళాశాల, రికార్డులను, పరిసరాల ను, విద్యార్థులకు అందించి మధ్యాహ్న భోజనాన్ని, వంట గదులను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో తెలుగు, ఆంగ్లం, పాఠ్యాంశాలను చదివించి వారి సామర్థ్యాన్ని తెలుసుకున్నారు, భూ వివాదంతో నిలిచిపోయిన జూనియర్ కళాశాల అసంపూర్తి పనులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకొచ్చేలా కృషి చేయాలని, సౌకర్యవంతమైన తరగతి గదులు లేక విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుంది ఉపాధ్యాయులు విద్యార్థులు, ఆయన దృష్టికి తీసుకువెళ్లగా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా భూ వివాదం పరిష్కరించి అసంపూర్తిగా నిలిచిపోయిన జూనియర్ కాలేజ్ భవన నిర్మాణ పనులు ప్రారంభించి వినియోగంలోకి తీసుకువస్తామని ఆయన హామీ ఇచ్చారు, పాఠశాల, కళాశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు, తరగతి గదుల్లో ఫ్యాన్లు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకుపోగా రూ.4 వేలు ఫ్యాన్ల కొనుగోలుకు తన సొంత నగదును అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చి కార్పొరేట్ స్థాయిలో విద్యావ్యవస్థను మెరుగుపరుస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, రామస్వామి, మాధవరావు, అశోక్ రెడ్డి, మాధవి, కృష్ణయ్య, వనిత, మధుకర్, మాలతి, కుసుమలత, బాల్ లింగయ్య, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# పార్టీ సంస్థాగత నిర్మాణమే పార్టీకి బలమైన పునాది

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 11): సంస్థాగతంగా పటిష్టమైన నిర్మాణం ఉన్నప్పుడే పార్టీ బలంగా ఉంటుందని రంగారెడ్డి జిల్లా ప్రంథాయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కెఎల్ఆర్ సూచన తో శుక్రవారం పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో క్లస్టర్ కన్వీనర్ కాకి ఈశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నర్సింహ, మండల పర్యవేక్షకులు రాజు నాయక్ సమక్షంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కృష్ణ, జరిగిన బాచుపల్లి గ్రామ కమిటీ అనుబంధ విభాగాల కమిటీలను,కార్యకర్తలో ఆమోదంలో ఉన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా చెవులపల్లి కృష్ణ,ఎస్సీసెల్ అధ్యక్షులు కత్తుల శ్రీశైలం, మహిళా అధ్యక్షురాలు కళ్యాణ్‌కార్ లక్ష్మీబాయ్, ఎస్టీసెల్ అధ్యక్షులు వలిగే కృష్ణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాంగీర్, వివిధ విభాగలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు మలగల విజయ్, సభ్యులు ఆనేగౌని నవీన్ గౌడ్,కొంతం యుగంధర్‌రెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తుల వెంకటేష్, యూత్ అధ్యక్షుడు పగడాల సుధాకర్,పార్టీ సీనియర్ నాయకులు మద్దెల శ్రీశైలం, బాలమల్లేష్ యాదవ్,నాగేష్ గౌడ్, కత్తుల మల్లేష్, యాలాల రాఘవేందర్, అం.య్య, మహేష్, భాస్కర్, ధనుంజయ్, మహేందర్, కుమార్, రాములు దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ప్రైవేట్ స్కూల్ అడ్మిన్

### ★4 లక్షల రూపాయలతో దొరికిన బ్యాగ్‌ను పోలీసులకు అందించారు అభినందించిన సీఐ సీతారాం



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 11): సహృదయంతో మానవత్వం చాటుకున్న ప్రైవేట్ స్కూల్ అడ్మిన్‌ను అభినందించిన సీఐ సీతారాం. వివరాలలోకి వెలితే ఆమనుగల్లు మున్సిపాలిటీ విఠాయిపల్లి చెందిన సురేష్ గురువారం సాయం 5 గంటలకు మండలంలోని జైత్వారం గ్రామ సమీపంలోని రామ్‌రెడ్డి ఫౌల్ట్రీ నుండి 4 లక్షల 14 వందలు రూపాయలను తన ద్విచక్ర వాహనంపై బ్యాగ్‌లో డబ్బులు తీసుకుని విఠాయిపల్లికి వెళ్తుండగా మార్గమధ్యలో డబ్బులు ఉన్న బ్యాగ్ పడిపోయింది. డబ్బుల విషయాన్ని విష్ణువర్ధన్ తెలపగా మాజీ కౌన్సిలర్ సుజాత రాములు ప్రోద్భలంతో కందుకూరు పీఎస్ విషయాన్ని చేరవేయగా కానిస్టేబుల్ కృష్ణ, రమేష్‌లలను సీఐ ఆదే శించగా వారు జైత్వారం నుండి సీసీ కెమెరాలను పరిశీలించగా కొత్తగూడ గేట్ సమీపంలో శ్రీనికేతన్ స్కూల్ ఉన్న పాఠశాల అడ్మిన్ బొడ్డ రోజకు బ్యాగ్ కపించగా జాగ్రత్త పరిచి స్కూల్ యాజమాన్యం తెలిపారు. తక్షణమే బ్యాగ్‌ను పోలీసులు చేదించగా కావున విష్ణువర్ధన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# యువన్ హై స్కూల్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 11):తెలంగాణ సాంస్కృతికి అద్దం పట్టేలా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ యువన్ హై స్కూల్ లో శుక్రవారం బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో హాజరుకాగా, మరికొందరు పోతరాజుల వేషధారణలో ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా యువన్ స్కూల్ చైర్మన్ తాటి మహేష్, స్కూల్ కరెస్పాండెంట్ కం ప్రిన్సిపల్ తాటి సుజాత, కో డైరెక్టర్ సుమ, విద్యార్థిని, విద్యార్థులతో కలిసి బోనాలు ఎత్తుకొని, పులి వేషాలు, పోతురాజుల విన్యాసాలతో డప్పు చప్పుళ్ల కోలాహలంతో సందడి



చేస్తూ శ్రీరామ కాలనీలో నెలకొన్న పోచమ్మ ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు దేవాలయాల వద్ద అయ్యే ఖర్చు పూర్తిగా బిజెయంసి అధికారులే భరించాలి : రవికాంత్ రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ ( జులై 11) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఈనెల 20వ తేదీ న నిర్వహించే బోనాల పండుగ కు దేవాలయాల వద్ద అయ్యే ఖర్చులు పూర్తిగా బి జె ఎం సి అధికారులు ఇవ్వాలని హైదర్ షాకోట్ బోనాల కమిటీ వైస్ చైర్మన్ కడారి రవి కాంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ కమిషనర్ దేవాలయాలకు అలంకరణ విద్యుత్ లైట్లు .సౌండ్ బాక్స్ లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. వాటితోపాటు మిగతా ఖర్చులకు కూడా అందజేస్తే బాగుంటుందని కోరారు. జిహెచ్ఎంసి పరిధిలో ఉండే దేవాలయాలకు బోనాల పండుగ ను ఘనంగా నిర్వహించేందుకు అయ్యే ఖర్చులను ప్రభుత్వం చెక్కుల ద్వారా అందిస్తుందని . జిహెచ్ఎంసి లో ఉన్న ఆనవాయితీ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కూడా ఆచరిస్తే బాగుంటుందని సూచించారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పండ్ల మనోజ్



గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 11)రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించడం హర్షించదగ్గ విషయమని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పండ్ల మనోజ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి బీసీలకు రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ లందరూ ఎల్లప్పుడు రుణపడి ఉంటారని తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడం శుభ పరిణామం బీసీ సెల్ నాయకుడు అంకం శ్రీనివాస్



గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 11) రాష్ట్రంలో బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలో పోటీ చేయడానికి 42% శాతం రిజర్వేషన్లు కల్పించడం హర్షించదగ్గ విషయమని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ నేత అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా బీసీలకు కల్పించని సువర్ణ అవకాశం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కల్పించిందని అన్నారు. దేశ చరిత్రలో బీసీలకు ఇప్పటివరకు ఎవరు చేయలేని పనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారని వెల్లడించారు. బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినందుకు బీసీలందరూ కాంగ్రెస్ పార్టీ కి రుణపడి ఉంటారని తెలిపారు.

## అమ్మవారి సేవలో పాల్గొంటున్న గనాటే రాజుకు సన్మానం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 11):నిత్యం భగవంతునికి పూజలు చేస్తూ, అమ్మవారి సేవలో పాల్గొంటున్న సామాజిక సంఘ కర్త ఘనాటే రాజును శ్రీరామ కాలనీ పోచమ్మ ఆలయ పూజారి మహేష్ శుక్రవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఆలయాలకు సేవలు చేస్తున్న గణాటే రాజుకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.

# సమాజసేవలో రవీందర్ రెడ్డి(ఆర్ఆర్ఆర్)....

- రోడ్లపై పడిన గుంతలను పూడ్చివేయించిన ఆర్ఆర్ఆర్
- సమాజ సేవలో పాలుపంచుకుంటున్న రవీందర్‌రెడ్డిని అభినందిస్తున్న మండల ప్రజలు



**నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (జులై 11):**మండల కేంద్రంలోని చిట్టిగిద్ద గేట్ నుండి వట్టి మీనంలపల్లి వరకు గుంతలమైన రోడ్డును రవీందర్ రెడ్డి(ఆర్ఆర్ఆర్) ప్రత్యేక చొరవ తీసుకుని గుంతలను పూడ్చి ప్రజలకు ఇబ్బందులు కాకుండా చర్యలు చేపడుతున్నారు.గత కొన్ని సంవత్సరాల నుండి రోడ్డు పూర్తిగా గుంతలు పడి ఉన్న ఎవరూ పట్టించుకోకపోవడమే కాకా చూస్తూ వెళుతున్నారే తప్ప ఎవరూ కూడా ముందుకు వచ్చి గుంతలను పూడ్చి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయలేదు.ఇది గమనించిన అంతమోళ్ల రవీందర్ రెడ్డి తనే స్వయంగా రోడ్డును బాగు చేయించాలని భావించి జెసిబి,టిప్పర్లతో గుంతలు పడిన రోడ్డును [illegible]. అంతే కాకుండా స్కూళ్లలోని, హాస్టల్ లో విద్యార్థులను విషపూరితమైన సర్పాల నుంచి కాపాడేందుకు పరిసరాల్లో చదును చేసి శుభ్రం చే యించారు. రవీందర్ రెడ్డి చేస్తున్న సమాజ సేవను చూసిన మండల ప్రజలు అభినందిస్తున్నారు.తన సొంత బిజినెస్ చేసుకుంటూ అందులోనుండి కొంత ప్రజల కొరకు ఖర్చు పెట్టడం ఎంతో ఆనందమని ప్రజలు తెలుపుతున్నారు. వాహనదారులు బండ్లను ఆపి ఆయనను చాలామంది అభినందిస్తున్నారు.ఇలాంటి మనుషులు ఉండడం మన మండల ప్రజలకు అదృష్టమని రైతులు ,విద్యార్థులు వాహనదారులు ఎంతో సంతోషపడుతున్నారు. ఇలాంటి సేవలు ఎన్నో చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇలాంటి వ్యక్తులకు భగవంతుడు ఎల్లప్పుడూ ఆయన వెంబడి ఉంటూ ఆయనను ఇలాంటి సేవ లు చేయడానికి ఆశీర్వదించాలని ఉన్నారు. అయినా సేవలకు మండల ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు.



# అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాల్సిందే

### కేవీపీఎస్, దళిత ప్రజా సంఘాల డిమాండ్



అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాల్సిందే ప్రజా సంఘాలు

**యాలాల మేజర్ న్యూస్: (జూలై 11)** మండల కేంద్రంలో కేవీపీఎస్ దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు,ఇండ్లు ఇవ్వాలని యాలాల తహసీల్దార్ వెంకటస్వామి వినతిపత్రం అందజేశారు,ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను నియమించడంతో అర్హులకు కాకుండా కమిటీ సభ్యులకు నచ్చిన విధంగా ఇండ్లు మంజూరు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకాన్ని ఇల్లు లేని పేదలకు కాకుండా, కాంగ్రెస్ కార్యకర్తలకు ఇస్తున్నారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యాలాల మండలంలోని వివిధ గ్రామాలలో అర్హులైన నిరుపేదలకు ఇండస్థలాలు ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.. ఇప్పటికైనా అధికారులు మండలంలోని పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లపై అధికారులు సర్వే చేసి ఇవ్వాలను ప్రభుత్వంన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, దప్పు మహేందర్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సూర్య ప్రకాష్, మెట్లీ కృష్ణ, నర్సింలు, నెత్తి నర్సింలు,నెత్తి ఆశప్ప,పకీరప్ప,శివకుమార్, హనుమంత తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం!

- 100 రోజుల ప్రణాళికలో భాగంగా నాగారంలో ఆరోగ్య శిబిరం విజయవంతం



కీసర,మేజర్ న్యూస్, (జూలై 11): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 40వ రోజు ఆరోగ్య శిబిరం నాగారం పురపాలక సంఘ పరిధిలోని గోదుమకుంట వార్డు ఆఫీస్ వద్ద శుక్రవారం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఈ.సి.ఐ.ఎల్‌కు చెందిన జీనియ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

ఈ శిబిరంలో పురపాలక సానిటేషన్ సిబ్బందితో పాటు 100 మందికి పైగా గ్రామస్తులు చురుకుగా పాల్గొన్నారు. కంటి పరీక్ష, దంత పరీక్ష, ఈసీజీ, షుగర్, బీపీ వంటి ఆరోగ్య పరీక్షలను అనుభవజ్ఞులైన వైద్యులు నిర్వహించారు. అవసరమైన మందులను శిబిరం లోనే ఉచితంగా పంపిణీ చేయడంతో ప్రజలు ఈ కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేశారు.

**ప్రతిరోజూ అభివృద్ధి పనులకు విశేష స్పందన**

పురపాలక సంఘ పరిధిలోని అన్ని వార్డుల వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు రాష్ట్ర ప్రభుత్వ 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ, కొత్తగా గుర్తించిన అభివృద్ధి పనులపై నివేదికలు సమర్పిస్తున్నారు. ఈ క్రమంలో వార్డు స్థాయిలో అభివృద్ధి చర్యలు ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్నాయి. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, వార్డు ఆఫీసర్ ధర్మారెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఏ. బాబు, అన్ని వార్డుల వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, జీనియ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా డాక్టర్ రజితకు ప్రశంస పత్రం అందజేత



దోమ, మేజర్‌న్యూస్ (జులై 11): ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా దోమ మండల ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రజితకు జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా ప్రశంస పత్రమును జిల్లా వైద్యాధికారి లలితాదేవి చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా జిల్లా ఎం పి హెచ్ ఈ ఓ గా ప్రభు లింగం, హెచ్ ఏ ఎల్ ఎఫ్ గా ప్రమీలదేవి ఆశగా ఆతియా బేగం ను ఎంపిక చేసిన జిల్లా వైద్యాధికారిలలిత దేవి చేతుల మీదగా ప్రశంస పత్రాలను అందజేశారు.

# నేడు వికారాబాద్ అబ్కారీ పోలీస్ స్టేషన్ ప్రారంభం...

- హజరుకానున్న మంత్రులు జూపల్లి, శ్రీధర్ బాబు, స్పీకర్ ప్రసాద్ కుమార్
- జిల్లా మద్య నిషేధ మరియు ఆబ్కారీ అధికారి కే .విజయభాస్కర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూలై11): నేడు వికారాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ, పర్యాటకం, సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించనున్నట్లు జిల్లా మద్య నిషేధ మరియు ఆబ్కారీ అధికారి కే .విజయభాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,జిల్లా ఇంచార్జ్ మంత్రి,ఐటీ కమ్యూనికేషన్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,ఎక్సైజ్ శాఖ కమిషనర్ సి. హరికిరణ్ హాజరు అవుతారని ఆయన తెలిపారు.

# గుముడాల్‌లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఫార్మర్ ఐడి నమోదు



**దోమ, మేజర్‌న్యూస్ (జులై 11):**

గుముడాల్ గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఫార్మర్ ఐడి అనేది రైతులకు అందించే డిజిటల్ గుర్తింపు కార్డు అని దాదాపూర్ క్లస్టర్ ఏఈఓ చెన్నయ్య అన్నారు. దోమ మండలం గుండాల గ్రామంలో ఫార్మర్ ఐడి కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం లో భాగంగా అయన మాట్లాడుతూ ఇది ఆధార్ కార్డుతో లింక్ అయ్యి ఉంటుంది. ఈ కార్డు యొక్క నమోదుకు పదకొండు అంకెల ఐడిలో రైతు పేరు, ఆధార్ నం, మొబైల్ నం, పట్టా పాసబుక్ వివరాలు సర్వే నెంబర్లు తదితర సమాచారం నమోదు చేస్తారు. కేంద్రం అమలు చేస్తున్న కిసాన్ సమ్మన్ నిది,సాయిల్ హెల్త్ కార్డులు, ఫసల్ భీమా వంటి పథకాలకు తప్పని సరి కానుంది,ఈ ఐడి లేకుండా రైతులకి ఇకపై కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు లభించవు అని మాట్లాడారు. ఈ నమోదు కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటి డైరెక్టర్ పట్లొల్ల ప్రభాకర్ రెడ్డి,వాటర్ మ్యాన్ దస్తయ్య గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతుల మీదుగా రూ.1.10 లక్షల చెక్కు అందజేత

### ... గోధుమకుంట గ్రామస్తుడు బాలమలేష్‌కు వైద్య సహాయంగా ఎల్ఓసీ మంజూరు



**కీసర,మేజర్ న్యూస్ (జూలై 11):**గోధుమకుంట గ్రామానికి చెందిన బాలమలేష్‌కు వైద్యచికిత్స నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన రూ. 1,10,000 ఎల్వోసీ పత్రాన్ని మేడ్చల్ శాసనసభ్యులు, మాజీ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుడికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ, వైద్య సహాయం అవసరమైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ప్రజలు అర్హతను బట్టి ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో గోధుమకుంట గ్రామ మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశంలో బీసీల శకం ప్రారంభమైంది

**బిబీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు**



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 11) : భారతదేశంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీల శకం ప్రారంభమైందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు అన్నారు . శుక్రవారం ఆయన శంషాబాద్ లో బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో అస్తిత్వ ఉద్యమాలు ఊపందుకుంటున్న పరిస్థితి నేడు కనిపిస్తున్నదని ఒకపక్క ఎమ్మార్పీఎస్ వర్గీకరణ మరో పక్క స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కొరకు బీసీ ఉద్యమాలకు తలొగ్గి రాష్ట్రంలో బీసీ కులగణనను చేపట్టడం 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని శాసనసభలో బిల్లు ఆమోదింపజేసి కేంద్రానికి పంపి రాష్ట్రపతి ఆమోద ముద్రకై డిమాండ్ చేయడం మరోపక్క కరుడుగట్టిన బీసీ వ్యతిరేక పార్టీ బీజేపీ కూడా బీసీ ఉద్యమాలకు తలవంచి బీసీకుల గణన చేపడతామని ముందుకు రావడం... ఇవన్నీ కూడా బీసీ ఉద్యమ విజయాలుగా భావించవచ్చని ఆయన అన్నారు. సెప్టెంబర్ 30 నాటికి తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో నిన్న జరిగిన రాష్ట్ర మంత్రివర్గంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ బిల్లుకు ఆమోదం ముద్ర వేసేలా చర్యలు తీసుకోవాలని అందుకు రాష్ట్ర బీజేపీ నేతలు రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వపై ఒత్తిడి తెచ్చి బీసీ బిల్లు సాధించాలని అందుకు కాంగ్రెస్, బీజేపీ సమన్వయంతో పనిచేసి బీసీలకు న్యాయం చేయాలని ఇప్పుడు బీసీలకు అన్యాయం జరిగితే... మరో 10 ఏళ్లపాటు బీసీలు వివక్షతకు గురువుతూనే ఉంటారని ఎట్టి పరిస్థితుల్లోనూ 42 శాతం రిజర్వేషన్ తేల్చకుండా స్థానిక ఎన్నికలకు వెళ్ళనీయబోమని అందుకు అవసరమైతే రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలను ఐక్యం చేసి బీసీ ఐక్య ఉద్యమాలను నిర్మిస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశానికి కేతరాజు నరసింహ అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య కార్యక్రమాల నివేదిక ప్రవేశపెట్టారు. సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జే ఆనంద్ గౌడ్, రాములు గౌడ్, జిల్లా కోశాధికారి పొన్నాడి శ్రీనివాస్, కుంచాల సౌజన్య, మారే బోయిన నరేందర్, సదానంద గౌడ్, పడమటి వెంకటయ్య, దేరంగుల శంకర్, రాపోలు రమేష్, బండారి రేణుక, కొండే బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం కిటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**సీఎం రేవంత్ రెడ్డి తోపాటు పలువురు మంత్రులకు పాలభిషేకం**



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 11): వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కేటాయించిన సీఎం తో పాటు పలువురు మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ నాదర్ గుల్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న కేబినెట్ లో ప్రతిష్టాత్మక నిర్ణయం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం కేటాయించిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ కి బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకి పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మేయర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాజరై సీఎం తో పాటు పలువురు మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటి డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, నాయకులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, మర్రి హన్మంత్ రెడ్డి, పుట్టగల్ల జగన్, కందడి శ్రీరామ్ రెడ్డి, బంగారి అశోక్, వెంకటేష్ యాదవ్, వెంకటేష్ గౌడ్, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ కళ్యాణలక్ష్మి పథకం నిరుపేదలకు వరం

★మండలంలోని వివిధ గ్రామాల లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 11): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి పథకం నిరుపేదలకు వరం లాంటిదని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. మాడ్గుల మండలంలోని పేద, మధ్యతరగతివర్గాల ప్రజలు ఈ పథకానికై ఎదురుచూడగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో 220 మంది కళ్యాణలక్ష్మి చెక్కులు మంజూరయ్యాయని వారు వివరించారు. ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కార గ్రహిత దివంగత సూధిని జైపాల్‌రెడ్డి సోదరులు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మామ సూధిని పద్మారెడ్డి తామందరికి వెన్నంటి వుండి మాడ్గుల మండలాభివృద్ధికి అహర్నిషలు కృషిచేస్తున్నట్లు భట్టు కిషన్‌రెడ్డి, గౌరవరం ప్రభాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఈ మేరకు మాడ్గుల మండలం పల్గుతాండ గ్రామపంచాయతి పరిధిలోని పడమటితాండకు చెందిన జఠావత్ సరోజకు మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కును మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు జఠావత్ లాలునాయక్‌తో కలిసి మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి పంపిణీ చేయగా ఆర్కపల్లి గ్రామానికి చెందిన 14మంది లబ్ధిదారులకు, ఇర్విన్, నల్లజెర్వు తదితర గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి పంపిణీ చేశారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి ఆ గ్రామ లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు.

## స్వచ్ఛతకు మారుపేరు పారిశుద్ధ్య కార్మికులు : షేక్ అఫ్జల్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 11):జల్ పల్లి స్వచ్ఛతకు మారుపేరు పారిశుద్ధ్య కార్మికులను జల్ పల్లి మాజీ ఎంపీటీసీ షేక్ అఫ్జల్ అన్నారు.జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో షేక్ అఫ్జల్ పాల్గొని సిబ్బందిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు ఆయనకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం షేక్ అఫ్జల్ మాట్లాడుతూ. మున్సిపల్ కార్మికుల సేవలు మరువలేని అని, జల్ పల్లి స్వచ్ఛతకు మారుపేరు పారిశుద్ధ్య కార్మికులనీ అన్నారు.

# లారీ కారు ఢీ – ఇద్దరు మృతి

★కొత్తూరు మున్సిపాలిటీలోని జాతీయ రహదారిపై బుధవారం అర్ధరాత్రి ఘటన

★మృతుల్లో ఒకరు జండాగూడెం మాజీ సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి



కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూలై 11): కొత్తూర్ మున్సిపాలిటి పరిధిలో జాతీయరహదారిపై బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో లారీ, కారు ఢీకొని ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. ఘటనకు సంబంధించి కొత్తూర్ ఎస్.ఐ గోపాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం జండాగూడెం తాజా మాజీ సర్పంచ్ పరిగి చంద్రశేఖర్‌రెడ్డి(48), నందిగామ మండలం దేవుని మామిడిపల్లి గ్రామానికి చెందిన ఎర్రగుంట చంద్రశేఖర్‌రెడ్డి (45)లు వారి స్వగ్రామం జండాగూడెంకు వెళ్తుండగా కొత్తూర్ మున్సిపాలిటి పరిధిలోని జాతీయ రహదారిపై వారు ప్రయాణిస్తున్న కారును ఎదురుగా వచ్చిన లారీ ఢీకొనడంతో మాజీ సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి అక్కడికక్కడే మృతిచెందగా మరో వ్యక్తి అయిన పరిగి చంద్రశేఖర్‌రెడ్డిని ఆసుపత్రికి తరలించిన అనంతరం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్.ఐ వివరించారు. ఈ మేరకు ఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ గోపాలకృష్ణ వెల్లడించారు.

## సీజన్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**డీఎంఅండ్ హెచ వో వెంకటేశ్వరరావు**



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 11) వర్షాకాల నేపథ్యంలో సీజన్ వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని డిఎం అండ్ హెచ్ వో వెంకటేశ్వరరావు సూచించారు. ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఆసుపత్రి రికార్డులను పరిశీలించి రోగులకు అందిస్తున్న సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలు, రోగ నివారణ మందు బిల్లల నిలువలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలను పొందాలని ఆయన సూచించారు, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల దురుసుగా ప్రవర్తించకుండా మెరుగైన వైద్యం అందించాలని కోరారు ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలిని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నాగరాజు, మంజుల దేవి మైమూనా బేగం ,జయశ్రీ ఎం పి హెచ్ ఓ తిరుపతిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వేణు ఏసుమని, ఇందిరా, చంద్రశేఖర్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ భూముల రక్షణపై కట్టుదిట్టమైన చర్యలు

### బోడుప్పల్‌లో అసైన్డ్ భూముల పరిశీలన చేసిన అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 11):
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ప్రభుత్వ భూముల పరిరక్షణ చర్యల్లో భాగంగా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి శుక్రవారం బోడుప్పల్ గ్రామాన్ని సందర్శించారు. మేడిపల్లి మండలానికి చెందిన సర్వే నంబరు 63లో ఉన్న ప్రభుత్వ భూములు, అసైన్డ్ ల్యాండ్‌ను కీసర ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి, మేడిపల్లి ఎమ్మార్వో హసీనలతో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, "సర్వే నంబరు 63లో గల ప్రభుత్వ భూమిపై అక్రమ ఆక్రమణలు జరుగకుండా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి," అని అధికారులను ఆదేశించారు. అదే సర్వే నంబరులో ఉన్న అసైన్డ్ భూములను కూడా పరిశీలించిన ఆయన, వాటి స్థితిగతులపై సమగ్ర నివేదిక ఇవ్వాలని సూచించారు.
అక్రమాలపై ముందస్తు నివారణ చర్యలతో పాటు, అవసరమైనపుడు పోలీస్



బోడుప్పల్‌లో ప్రభుత్వ భూముల పరిరక్షణపై..
భూములను సందర్శించిన అదనపు కలెక్టర్..

సహకారం తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో మున్సిపల్, రెవెన్యూ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలన్నారు.

# బిఎల్ఓ లకు ఓటర్ నమోదు ప్రక్రియ శిక్షణ కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

బంట్వారం, మేజర్‌న్యూస్ (జులై 11): మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో బిఎల్ఓ లకు ఓటర్ నమోదు ప్రక్రియ శిక్షణ కార్యక్రమం బంటారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో శనివారం తహసిల్దార్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బి ఎల్ఓ లకు ఓటరు నమోదు ప్రక్రియ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్ సందర్శించారు. ఓటర్ నమోదు ప్రక్రియలో ఎలాంటి తప్పులు జరగకుండా పారదర్శకంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు నమోదు చేసే విధంగా బిఎల్వోలు చూడాలని సూచించడం జరిగింది. అంతకుముందు ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రాలను సందర్శించి మధ్యాహ్న భోజనం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎల్ ఎం టి మాస్టర్ ట్రైనర్స్ రవీందర్ రెడ్డి, యాదయ్య, మధుసూదన్ రెడ్డి, కృష్ణ, ఎమ్మార్వో విజయ్ కుమార్, డిప్యూటీ ఎమ్మార్వో మహేష్ కుమార్, ఎంఈఓ వెంకటేశ్వరరావు .మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బ్యుల, ఆర్ఐ రామ్ గోపాల్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పట్ల ప్రజలకు అవగాహన

### మోమిన్ పెట్ సీఐ జి. వెంకట్

**మోమిన్ పెట్ మేజర్ న్యూస్ (జూలై11):**
ప్రజలు ఎటువంటి గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చిన ఫోన్ కాల్ కు బ్యాంకు వివరాలు చెప్పి మోసపోరాదని సిఐ.జి వెంకట్ ప్రజలకు అవగాహన కల్పించారు శుక్రవారం మోమిన్ పెట్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మర్పల్లి మోమిన్పేట్ నవబ్ పేట్ పోలీస్ స్టేషన్ల యందు ఆన్లైన్ సైబర్ క్రైమ్ నేరాలకు సంబంధించిన వివిధ ఫిర్యాదులు రాగా అట్టి ఫిర్యాదుల మేరకు మోమిన్ పెట్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసి అట్టి కేసులను సీఐ.జి వెంకట్. ఆధ్వర్యంలో ఛేదించి అట్టి కేసులలో డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తుల అకౌంట్లో ఓల్డ్ చేసి మరియు అట్టి అకౌంట్లో నుండి డబ్బులు రికవరీ చేసి ఫిర్యాదుదారులకు తమ అకౌంట్లో జమ చేయించనైనది అని ఆయన తెలిపారు మరియు ప్రజలు ఎటువంటి గుర్తు తెలియని వ్యక్తుల నుండి నచ్చిన ఫోన్ కాల్స్ కు మరియు పార్ట్ టైం జాబులకు సంబంధించిన ఫోన్ కాల్స్. కు



ప్రజలు తమ సమాధానం ఇచ్చేటప్పుడు తమ యొక్క బ్యాంకు వివరాలు గానీ తమ ఏటీఎం వివరాలు గానీ గుర్తుతెలియని వ్యక్తులతో చెప్పి మోసపోరాదని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎస్సై అరవింద్ ఫిర్యాదుదారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి

దోమ, మేజర్‌న్యూస్ (జులై 11): చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నారాయణపేట జిల్లా,కోస్గి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఏదుల మల్లేష్ తండ్రి వెంకటయ్య వయస్సు (21) బతుకుదెరువు కోసం హైదరాబాదులో స్విగ్గి డెలివరీ బాయ్ గా చేస్తూ గత వారం రోజుల క్రిందట తన సొంత గ్రామానికి వచ్చి తిరిగి హైదరాబాద్ వెళుతున్నా అని చెప్పి బుధవారం ఊటుపల్లి గ్రామ సమీపంలోని ఫారెస్ట్ అడవి ప్రాంతంలో చెట్టుకు ఉరివేసుకొని



చనిపోయాడు. ఊటుపల్లి గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని చనిపోయిన వ్యక్తి ని పోస్టుమార్టం నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చనిపోయిన వ్యక్తి అక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని దోమ పోలీసులు తెలిపారు.

## మాదిగల ఐక్యతను చాటుదాం

- గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలి
- ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కిష్టయ్య మాదిగ



పూడూర్ మేజర్ న్యూస్ (జూలై 11): గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కృష్ణయ్య మాదిగ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రాకంచెర్ల ఆలయ ప్రాంగణంలో మండల ఎంఆర్పిఎస్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ నెలాఖరు కల్లా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా లు ఎగరాలని సూచించారు.మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగల ఐక్యతను చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఏసు మాదిగ,నరసింహ మాదిగ, ఉపాధ్యక్షులు శేఖర్ మాదిగ, నాయకులు దిలీప్, శ్రావణ్, సుధాకర్,ప్రదీప్, విజయ్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు చెల్లించండి

### జిల్లా అతిథి అధ్యాపకుల అధ్యక్షులు శ్రీనివాస్

వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 11): వికారాబాద్ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ( పార్ట్‌టైం )అతిథి అధ్యాపకులు లెక్చరర్లు 56 మంది గత సంవత్సరం 5 నెలలుగా జీతం లేకుండా సేవలు అందిస్తున్నామని విద్యార్థులకు నిరంతరం నాణ్యమైన విద్యను అందిస్తూ, ప్రభుత్వ విధి విధానాలకు అనుగుణంగా విధులు నిర్వహిస్తున్నామని జిల్లా అతిథి అధ్యాపకుల అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. అయినా మా జీతాలు విడుదల చేయకపోవడం వల్ల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. కుటుంబ పోషణ, జీవనాధారం పూర్తిగా జీతాలపై ఆధారపడిన కారణంగా, మానసిక ఒత్తిడికి లోనవుతున్నామపి తెలిపారు. ప్రభుత్వ పెద్దలు, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి, తమకు జీతాలను వెంటనే విడుదల చేయాలని కోరారు.

## బీసీలు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్

**దోమ, మేజర్ న్యూస్ (జులై 11):** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీలకు 42 శాతం రాజకీయ మరియు ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పించినందుకు బీసీలందరూ కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలందరూ మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఘన విజయం అందించాలన్నారు. 32 శాతం



ఉన్న బీసీ రిజర్వేషన్లనీ 23 శాతానికి తగ్గించి బీసీల నడ్డి విరిచిన టీఆర్ఎస్ పార్టీని పాతాళంలోకి తొక్కలని, బిజెపి పార్టీ బీసీ లను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా చూసి కేంద్రంలో గద్దెనెక్కి బీసీలపై కపట ప్రేమ చూపిస్తుందని దమ్ముంటే దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లను అమలు చేసి చూపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభలో 42 శాతం బీసీ బిల్లు అమల్లో మన వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హయాంలో బిల్లు పాస్ కావడం మరింత సంతోషాన్ని కలిగించిందని హర్షం వ్యక్తం చేశారు .

## సైబర్ క్రైమ్ పట్ల ప్రజలకు అవగాహన

### మోమిన్ పెట్ సీఐ జి వెంకట్

మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (జులై 11): ప్రజలు ఎటువంటి గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చిన ఫోన్ కాల్ కు బ్యాంకు వివరాలు చెప్పి మోసపోరాదని సిఐ.జి వెంకట్ ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం మోమిన్ పెట్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మర్పల్లి మోమిన్పేట్ నవబ్ పేట్ పోలీస్ స్టేషన్ల యందు ఆన్లైన్ సైబర్ క్రైమ్ నేరాలకు సంబంధించిన వివిధ ఫిర్యాదులు రాగా అట్టి ఫిర్యాదుల మేరకు మోమిన్ పెట్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసి అట్టి కేసులను సీఐ.జి వెంకట్. ఆధ్వర్యంలో ఛేదించి అట్టి కేసులలో డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తుల అకౌంట్లో ఓల్డ్ చేసి మరియు అట్టి అకౌంట్లో నుండి డబ్బులు రికవరీ చేసి ఫిర్యాదుదారులకు తమ అకౌంట్లో జమ చేయించనైనది అని ఆయన తెలిపారు. మరియు ప్రజలు ఎటువంటి గుర్తు తెలియని వ్యక్తుల నుండి నచ్చిన ఫోన్ కాల్స్‌కు మరియు పార్ట్ టైం జాబులకు సంబంధించిన ఫోన్ కాల్స్‌కు ప్రజలు తమ సమాధానం ఇచ్చేటప్పుడు తమ యొక్క బ్యాంకు వివరా లు గానీ తమ ఏటీఎం వివరాలు గానీ గుర్తుతెలియని వ్యక్తులతో చెప్పి మోస పోరాదని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎస్సై అరవిం ద్ ఫిర్యాదుదారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాకొండ తాండలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**దోమ, మేజర్‌న్యూస్ (జులై 11):**
దోమ మండల పరిధిలోనిరాకొండ తాండలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ చేసిన రాకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి కుమార్, మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య, చాపల శ్రీనివాస్, మజ్జి వెంకటయ్య, కొత్త చంద్రయ్య, కావాలి రామచంద్రయ్య, రెడ్యా నాయక్, కావలి లక్ష్మయ్య, సంతోష్,మోహన్, తండావాసులు గ్రామస్తులు తదితరులు పాలుగోన్నారు..

# సామాజిక రాజకీయ మార్పు కొరకే బీసీలకు 42% రిజర్వేషన్లు

**- బీసీలకు 42% రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో బిల్లుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు చరిత్రలో నిలిచిపోతుంది**

**-రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్ -భారతదేశంలో ఏ రాష్ట్రం లో ఏ రాజకీయ పార్టీ తీసుకొని నిర్ణయాలు కాంగ్రెస్ పార్టీ తీసుకుంది**

**-దేశంలో చరిత్రలో నిలిచిపోయే నిర్ణయాలు కాంగ్రెస్ పార్టీకే సాధ్యం : పామేన బీమ్ భరత్**







మొయినాబాద్ మేజర్ న్యూస్( జూలై 11 ) భారతదేశంలో జనాభాలో సగభాగమైన బీసీలు రాజకీయంగా సామాజికంగా ఎదగాలని సదుద్దేశంతో బీసీలకు వచ్చే స్థానిక సంస్థల్లో 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి బీసీలకు 42% ఇచ్చేందుకు సాహసోపేతం నిర్ణయం తీసుకున్నారని దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కి దక్కని ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి పామేనా భీమ్ భరత్ అన్నారు గురువారం తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలుపుతూ మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో మండల కూడలిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని స్వీట్లు పంచుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో జనాభాలో సగమైన బీసీలకు ఇప్పటివరకు 33% రిజర్వేషన్ ఉండేది ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ 33% శాతం రిజర్వేషన్ను 27% శాతానికి కుదించి తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ఘోరమైన అన్యాయం చేశారన్నారు బీసీ లో రాజకీయంగా సామాజికంగా ఎదగకుండా అణగదొక్కారన్నారు ఎన్నికల సమయంలో మేము అధికారంలోకి వస్తే బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నెరవేరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది అందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు

42 %శాతం రిజర్వేషన్ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నుండే అమల్లోకి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పడం అభినందనీయమన్నారు ఎస్సీ వర్గీకరణకు దేశంలో ఏ రాష్ట్రం ముఖ్యమంత్రి తీసుకొని విధంగా ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు పెట్టాడన్నారు ఈ రెండు నిర్ణయాల వల్ల దేశ చరిత్రలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలిచిపోతారన్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తూ వస్తుందని పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు రాజకీయంగా సామాజికంగా ఎదిగేందుకు వారి అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పాటుపడుతూ ఉంటుందని ఇక ముందు ముందు రాష్ట్రంలో వచ్చేది బడుగు బలహీనవర్గాల రాజ్యమేనని రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు ఈ కార్యక్రమంలో చిలుకూరు మాజీ సర్పంచ్ భద్రప్ప తోల్కట్ట మాజీ సర్పంచ్ బొలిగిద్ద సత్యనారాయణ మాజీ ఎంపీటీసీలు గణేష్ మాధవరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణారెడ్డి బట్టు విట్టల్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి ఆర్మీ కుమార్ గుర్రాల భాస్కర్ ఆలూరు రాములు మైనార్టీ సెల్ రియాజ్ కరణ్ సుధాకర్ మిరాజ్ జయరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏఎమ్‌సి మాజీ చైర్మన్ బికెఆర్, కాంగ్రెస్ నేత ఎస్‌కెఆర్‌లకు ఘనసత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 11): మాడ్గుల మండలంలో 82కోట్ల 70లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనుల శంఖుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవిశ్రాంతంగా కృషిచేసిన మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డిలను శుక్రవారం ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్‌ల ఆధ్వర్యంలో వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పేద, మధ్యతరగతివర్గాల పేదలకు ప్రభుత్వం ద్వారా 2022 సంవత్సరం నుండి కళ్యాణలక్ష్మి పథకం చెక్కులు అందక ఇబ్బందులు పడుతుండగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవచూపి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ , ఇబ్రహీంపట్నం ఆర్డీఓ, మాడ్గుల తహసీల్ధార్‌లతో పలుమార్లు బేటి అయి 220 మంది పేదలకు కళ్యాణలక్ష్మి పథకం చెక్కులు మంజూరయ్యేలా కృషిచేసినట్లు ఈ సందర్భంగా ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్‌లు వివరించారు. రాబోవు రోజుల్లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, రాష్ట్ర మంత్రుల సహకారంతో మాడ్గుల మండలాన్ని మరింత అభివృద్ధి చేసేలా చొరవచూపాలని వారు కోరారు. బికెఆర్, ఎస్‌కెఆర్‌లను సత్కరించినవారిలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యాదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, ఇర్విన్ కాంగ్రెస్ గ్రామకమిటి ఉపాధ్యక్షులు ఎనమల్ల గోవర్ధన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాబా, యూత్ కాంగ్రెస్ ఇర్విన్ గ్రామకమిటి అధ్యక్షులు మామిడి శివగౌడ్, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు బావండ్లపల్లి కోటయ్య, సమీర్, సలీం తదితరులు ఉన్నారు.

# చర్లపల్లి డివిజన్‌లో అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి : కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

కాప్రా, మేజర్ న్యూస్: చర్లపల్లి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కోరారు. శుక్రవారం జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన 5వ సాధారణ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ ను, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్. వి. కర్ణన్ లను కలిసి కార్పొరేటర్ వినతి పత్రం అందజేశారు. ప్రధా నంగా శివసాయినగర్ కాలనీ నుండి కుషాయిగూడ డి మార్ట్ వరకు మొదటి విడత బాక్స్ డ్రెయిన్ పనులు త్వరగా పూర్తి చేసి, రెండవ విడత డి మార్ట్ నుండి సాయి నగర్, కృష్ణారెడ్డి నగర్ వరకూ పనులు వెంటనే ప్రారంభిం చాలని కోరారు. అలాగే కుషాయిగూడ, నాగార్జున కాలనీ, ఇందిరానగర్ పెద్ద చెర్లపల్లి, చిన్న చర్లపల్లి, పూకట్ నగర్, భరత్ నగర్, కాలనీలలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని కోరారు. చర్లపల్లి డివిజన్‌లో కొనసాగుతున్న శ్మశానవాటిక నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు.



# ఘనంగా కోట వేణు జన్మదిన వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 11): నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కోట వేణు గౌడ్ జన్మదినం సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేష్, మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్‌రామక్రి ష్ణారెడ్డి, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శ్రీరాములు పాల్గొని శాలువాతో సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటి డైరెక్టర్లు కుమార్, లక్ష్మీ శ్రీ, గుడి మాల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ బండారి శంకర్, నాయకులు శ్రవణ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మమ్మకు నివాళులర్పించిన సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, మేజర్ న్యూస్ (జూలై 11): మహేశ్వరం మండల కేంద్రం మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్ కీశే కర్రోళ్ల.లక్ష్మమ్మ పరమపదించిన విషయం తెలుసుకున్న మహేశ్వరం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి హుటాహుటిన మహేశ్వరం గ్రామం చేరుకుని లక్ష్మమ్మ పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళులర్పించి చెంద్రయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..వారితో పాటు చిలకమర్రి నరసింహ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్, పిఏసిఎస్ చైర్మన్ మంచే. పాండు యాదవ్, వైస్ చైర్మన్ దేవరపల్లి. వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ కాడమోని ప్రభాకర్,సీనియర్ నాయకులు రాం రెడ్డి, పోతర్ల అంబయ్య యాదవ్,మునగపాటి నవీన్, దేవుల నాయక్, ఎం ఏ సమీర్, సీతారాం నాయక్, సిల్వా రెడ్డి, రవీనా నాయక్, చెంద్ర శేఖర్ రెడ్డి,కాకి కుమార్, కటికల శ్రీను, కట్నం పర్వతాలు,యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు దుద్దు కృష్ణ యాదవ్,శివ మాజీ సర్పంచ్ లు, మాజీ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# బిసి రిజర్వేషన్లకు 42 శాతం అమలు మహేశ్వరం నియోజవకర్గం మహేశ్వరం మండలంలో హర్షాతిరేకలు



మహేశ్వరం, మేజర్ న్యూస్ (జూలై 11): స్థానిక ఎన్నికల్లో బీసిలకు 42 శాతం అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఆర్ కె పురం డివిజన్ కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి టి పిసిసి సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నేత దేప భాస్కర్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ నేతలు సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బిసి రిజర్వేషన్ల పై చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడమే కాకుండా స్థానిక ఎన్నికల్లో అమలు చేస్తామని క్యాబినెట్ ఆమోదం పొందడం హర్షించదగ్గ విషయమని తెలంగాణ కాంగ్రెస్ యూత్ అనీ అన్నారు..- ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకీ ఈశ్వర్ ముదిరాజ్ ఏఎంసి వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, ఆలయ కమిటీ చైర్మన్, అల్లే కుమార్ ఆవుల యాదయ్య, రాజు నాయక్, అంధ్యానాయక్ లాజర్, మోహన్ రెడ్డి, చంద్రమోహన్, రాజు, సుధాకర్, ఎర్ర నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వీర సముద్రంలో బిసి సేన పురుషుల గ్రామ కమిటీ ఎన్నిక



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:11): మండల పరిధిలోని వీర సముద్రం గ్రామంలో శుక్రవారం నాడు మండల బి సి సేన అధ్యక్షుడు బోయ చెన్నయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్, జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు. మండల బి సి సేన అధ్యక్షుడు బోయ చెన్నయ్య మాట్లాడుతూ జిల్లేడు- చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని గ్రామాల లో ఈ కమిటీలు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడు బా రక కృష్ణ ఆదేశాల మేరకు ప్రతి గ్రామములో కమిటీలు ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. మన బి సి లు ఏ పార్టీ తరపున పోటీ చేస్తే తనకు ఓటు వేసే అవకాశం మనం మన బి సి అభ్యర్థికే ఓటు వేసి గెలిపించుకోవాలని అమే పిలుపు నిచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మన బి సి లు ఏకతాటిపైకి కలసి రావాలని ఆయన కోరారు. మన బి సి లు తలుచు కుంటే అతనే అతనే గెలుస్తాడా నీ ఆయన అన్నారు. ఈ గ్రామ కమిటీ ఎన్నిక ఇలా జరిగింది. అధ్యక్షుడు గా జనంపేట మల్లేశ్, ఉపాధ్యక్షులుగా రాసి మల్ల సత్యాయా, జానంపెట భారత్, ప్రధాకార్యదర్శి గా గోధుమ రాసి గోపాల్, కార్యదర్శులుగా తోకల సత్తయ్య, పిచ్చకుంట్ల పెంటయ్య, కోశాధికారిగా గోధుమ రాసి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు గా జానం పేట శ్రీనివాస్, గోధుమ రాసి యాదయ్య, రాసి మల్ల జంగయ్య, రాసి మల్ల నర్సింహులు, జానంపెట్ గోపాల్ లను ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని జయ శ్రీకాంత్ తెలిపారు.%అ%. ఈ కార్యక్రమంలో చౌదరి గూడెం మండల బి సి సేన ఉపాధ్యక్షులు అమృతం దామోదర్, అధ్యక్షుడు పుర్రా రాజు, షాద్ నగర్ నియోజక వర్గ కార్య వర్గ సభ్యులు ప్యా ట శ్రీకాంత్ ఆ గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విధులపట్ల అలసత్వం వహించిన ఇద్దరు పంచాయతి కార్యదర్శుల సస్పెండ్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూలై 11): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి, కందుకూర్ మండలాల పరిధిలోని గ్రామపంచాయతిలకు ఇద్దరు పంచాయతి కార్యదర్శులను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పంచాయతి అధికారి తెలిపారు. గ్రామపంచాయతిలలో పారిశుధ్యము, ట్రాక్టర్ నిర్వాహణ, తడి, పొడి చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహించడంతో పాటు విధుల పట్ల అలసత్వం ప్రదర్శించిన తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామపంచాయతి కార్యదర్శి డి. అనిత, కందుకూరు మండలం కొత్తగూడ గ్రామ కార్యదర్శి ఆర్. ఉమాదేవిలను సస్పెండ్ చేస్తూ శుక్రవారం కలెక్టర్ నారాయణరెడ్డి ఉత్తర్వులు వెలువరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈమేరకు ఆయా గ్రామపంచాతిలకు చెందిన ఇద్దరు పంచాయతి కార్యదర్శుల సస్పెన్షన్ వివరాలను జిల్లా పంచాయతి అధికారి ఒక ప్రకటనలో వెల్లడించారు.

# బాదిత కుటుంబాన్ని పరమార్శించిన మాజీ ఎమ్మెల్యే




తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 11) : మండల పరిదిలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన మద్దూరి రామస్వామి ఊరుకొండపేట్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తు, గత కొంత కలంగా అనారోగ్యంతో బాదపడుతూ హైతరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుదవారం మృతి చెందడం జరిగింది. రామస్వామి మృతి విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ తన కార్యకర్తలతో కలిసి బుదవారం పడకల్ గ్రామానికి చేరుకొని బాదిత కుటుంబాన్ని పరమార్శించి, రామస్వామి భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మాజీ జడ్పిటీసి దశరథ్ నాయక్, తలకొండపల్లి బిఆర్ఎస్ మండల అధ్యాక్షులు కుమ్మరి శంకర్, మల్లేష్, రవి, ఈరయ్య, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మునగనూర్ శనీశ్వర ఆలయం అర్చకులను ఘనంగా సన్మానించిన బీజేపీ నాయకులు





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 11) :గురుపూజా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో మునగనూర్ శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ శర్మను, అర్చకులు చక్రవర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు,గురు పూజ కార్యక్రమం జిల్లా కన్వీనర్ బోసుపల్లి ప్రతాప్, రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్ , మున్సిపల్ రైతు సేవ సహకార బ్యాంక్ వైస్ చైర్మన్, జిల్లా కోశాధికారి కొత్త రాంరెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కడారి శ్రీలత అనీల్ కుమార్, సీనియర్ నాయకులు నక్క రవీందర్ గౌడ్, జగన్ మెహన్, మాలిక్, ఠాగూర్, రామాచారి ,లక్ష్మణ చారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవు - మోకిలా సిఐ వీరబాబు

శంకరపల్లి మేజర్ న్యూస్ (జూలై 11) ఎవరైనా సరే 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే వారిపై చర్యలు తప్పవని మోకిలా సిఐ వీరబాబు తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా శుక్రవారం రోజున మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలోని మోకిల, జనవాడ గేటు వద్ద గల ఇండ్ల నిర్మాణాలలో పనిచేస్తున్న ఆరుగురు పిల్లలను పట్టుకొని, వారిని పనిలో పెట్టుకున్న యజమానుల పై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనర్ పిల్లలను ఎవరు కూడా పనిలో పెట్టుకోవద్దని, ఎవరైనా పనిలో పెట్టుకుంటే యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పిల్లల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బడికి పంపకుండా, పనికి పంపియకూడదని తల్లిదండ్రులకు సూచించారు. బడికి వెళ్లి వయసులో పిల్లలను పనిలో చేర్పిస్తే వారి భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. ఎవరైనా మైనర్ పిల్లలను పనిలో పెట్టుకుంటే తమకు సమాచారం అందించాలని సూచించారు.

# మినీ ట్యాంక్ ఆధునీకరణకు రూ 1.5 కోట్ల నిధులు మంజూరు : కార్పొరేటర్ శ్రావణ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని అన్నికాలనీలలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించ డమే తన ధ్యేయమని కార్పొరేటర్ శ్రావణ్ తెలిపారు. శుక్రవారం ఆయన, ఓల్డ్ మల్కా జిగిరి, సర్దార్ పటేల్ నగర్ లలో సీసీ రోడ్ల (ప్యాచ్ వర్క్) పనులకు భూమి పూజ చేశా రు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో సీసీ రోడ్లు, నాలా (డ్రైనేజీ) పనులు, అలాగే పెద్ద ఎత్తున ప్యాచ్ వర్క్‌లు చేపడుతున్నామన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఉల్ఫత్ నగర్ మజీద్ లైన్ లో సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గత 20 ఏళ్ళుగా తమ కాలనీ లో రోడ్ సమస్య పెండింగ్ లో ఉందని, చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఉల్ఫత్ నగర్ కాలనీ అధ్యక్షుడు, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి హబీబుద్ధీన్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. దీనికి ఆయన సాను కూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సాథిక్, మహ్మద్ షరీఫ్, అక్బర్ బాషా, మారు తీ ప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బిలాంగ్ యూఏఈలో ప్రారంభం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతదేశంలోని నాన్-రెసిడెంట్ ఇండియన్స్ (ఎన్ఆర్ఐలు) కోసం ప్రత్యేకంగా నిర్మించిన తొలి ఫిన్టెక్ యాప్ 'బిలాంగ్' గురువారం యూఏఈలో తన అధికారిక ప్రారంభాన్ని ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఎన్ఆర్ఐ జనాభాలో సుమారు 22% ఉన్న యూఏఈ, ఎన్ఆర్ఐల యొక్క అతిపెద్ద కేంద్రాల్లో ఒకటి. అలాగే, పూర్తిగా తిరిగి పంపించుకునే అవకాశాన్ని అందిస్తాయి. ఇందులో రిలెంట్లెస్ వెంచర్స్ మరియు ప్రముఖ ఏంజెల్ ఇన్వెస్టర్లు ı అభిరాజ్ సింగ్ భల్, వరుణ్ ఖైతాన్ (అర్బన్ కంపెనీ), అక్షంత్ గోయల్ (జొమాటో), వరుణ్ అలఘ్ (మామాఎర్త్), వినీత్ సేథి (పేయూ), అదిత్య శర్మ (మెకిన్సీ) ı పాల్గొన్నారు. బిలాంగ్, ఎన్ఆర్ఐలు భారతదేశంలో పెట్టుబడులు చేయడంలో ఎదుర్కొనే ప్రధాన సమస్యలను పరిష్కరించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.

గిఫ్ట్ సిటీలో లైసెన్సును పొందిన బిలాంగ్, ఈ సమస్యలకు పరిష్కారం చూపిస్తూ, ఎన్ఆర్ఐలకు పెట్టుబడి మార్గాలను సులభతరం చేస్తుంది. ప్రారంభంలో యూఎస్డీ ఫిక్స్డ్ డిపాజిట్లను అందించిన బిలాంగ్, త్వరలో మ్యాచువల్ ఫండ్స్, స్టాక్స్, ఇన్సూరెన్స్, కార్డులు వంటి ఇతర ఆర్థిక ఉత్పత్తులను కూడా జోడించనుంది. ఇవి ఎన్ఆర్ఐలకు మరింత లాభదాయకమైన పెట్టుబడులు, లావాదేవీ ఎంపికలు అందించగలవు. సీఈఓ అంకుర్ చౌధరి మాట్లాడుతూ భారతదేశం నుండి దూరంగా ఉండటం తనదైన సవాళ్లను తెస్తుంది ı సంక్లిష్ట క్రాస్-బోర్డర్ బ్యాంకింగ్ నుండి రిమోట్గా పెట్టుబడులను నిర్వహించడం వరకూ.



ప్రతి ఎన్ఆర్ఐ కఠిన శ్రమతో ప్రపంచ గుర్తింపును పొందాడు. కానీ ఆర్థిక సేవలు ఈ వేగానికి తగ్గట్టు అభివృద్ధి చెందలేదు. గిఫ్ట్ సిటీ ద్వారా యూఎస్డీ ఫిక్స్డ్ డిపాజిట్లకు సులభమైన, సురక్షితమైన యాక్సెస్తో ప్రారంభించి, గ్లోబల్ ఇండియన్స్ కోసం విశ్వసనీయ ఆర్థిక గృహంగా బిలాంగ్ను నిర్మిస్తున్నాం. ఎన్ఆర్ఐల కోసం భారతదేశాన్ని సులభతరం చేయడం మా దృష్టి."